

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 9182 474 575

www.rajamudranews.com
అక్షర
# రాజముద్ర
ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
AKSHARA RAJAMUDHRA
RNI No: TELTEL/2024/86684

| మేడ్చల్-మల్కాజ్‌గిరి | మంగళవారం | 07.07.2026 | సంపుటి: 3 | సంచిక: 155 | పేజీలు : 8 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| MEDCHAL-MALKAJGIRI | TUESDAY | 07.07.2026 | VOLUME : 3 | ISSUE : 155 | PAGES: 8 | COST: 2/- |

## విలేకరులు కావలెను
'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.
సంప్రదించాల్సిన చిరునామా..
సెల్ : 9182 474 575

# పర్యాటక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- తారామతి బారాదరి, దుర్గం చెరువును ఆకర్షణీయ కేంద్రాలుగా తీర్చిదిద్దాలని ఆదేశం
- వికారాబాద్‌ను టూరిజం హబ్‌గా అభివృద్ధి చేయాలని సూచన
- ఎకో టూరిజం, వారసత్వ కట్టడాల అభివృద్ధికి కార్యాచరణ

**హైదరాబాద్, జూలై 5:** తెలంగాణలో పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని ప్రధాన పర్యాటక ప్రాంతాలను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసి దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఎంసీహెచ్‌ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో జరిగిన సమావేశంలో పర్యాటక రంగ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సీఎం సమీక్షించారు. తారామతి బారాదరిని మరింత ఆకర్షణీయమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడంతో పాటు దుర్గం చెరువును పూర్తి స్థాయి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని సూచించారు. మంజీరా, దిల్‌కుషా అతిథి గృహాలను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయాలని అధికారులకు ఆదేశించారు. టూరిజం హబ్ అభివృద్ధి పథకం కింద వికారాబాద్‌ను ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని, అక్కడి వీరభద్రస్వామి ఆలయాన్ని యాదాద్రి తరహాలో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. అటవీ శాఖతో సమన్వయం చేసుకుని ఎకో టూరిజం

మిగతా 2వ పేజీలో..






## హమాలీలకు అండగా బీఆర్ఎస్

- హమాలీ కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని వెల్లడి
- రైతుల సమస్యలపై ప్రభుత్వంపై విమర్శలు
- మల్లాపూర్‌లో హమాలీ యూనియన్ మహాసభలో కేటీఆర్ వ్యాఖ్యలు

2

## బాబు జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం



- సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానేత
- ఆయన ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తి: కేటీఆర్
- తెలంగాణ భవన్‌లో మహనీయుడికి ఘన నివాళి

2



## గవర్నర్‌ను కలిసిన టెలిమెడిసిన్ సొసైటీ ప్రతినిధులు

- టెలిమెడిసిన్ సేవల విస్తరణపై చర్చ
- గ్రామీణ ప్రాంతాలకు నాణ్యమైన వైద్యం అందించడంపై దృష్టి

3



2

హైడ్రా పేరుతో పేదల ఇండ్ల
## కూల్చివేత తగదు

- రేవంత్ ప్రభుత్వంపై ఈటల రాజేందర్ తీవ్ర విమర్శలు
- హైడ్రా చర్యలపై కోర్టు కూడా ప్రశ్నించిందని వ్యాఖ్య
- జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో ప్రజలే తీర్పు చెబుతారని స్పష్టం



## రూ.300 కోట్ల అక్రమాస్తుల కేసు..

- డీఎస్పీ భీమ్‌రెడ్డి అరెస్ట్
- నాలుగు రోజుల తర్వాత అదుపులోకి తీసుకున్న ఏసీబీ
- నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరు
- కస్టడీ కోరే అవకాశంపై చర్చ

**హైదరాబాద్, జూలై 6:** ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో నిందితుడైన డీఎస్పీ భీమ్‌రెడ్డిని అవినీతి నిరోధక శాఖ అధికారులు అరెస్ట్ చేశారు. ఇటీవల ఆయనకు చెందిన పలు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించిన ఏసీబీ, సుమారు రూ.300 కోట్ల విలువైన అక్రమాస్తులను గుర్తించిన నేపథ్యంలో విచారణను మరింత వేగవంతం చేసింది.

మిగతా 3వ పేజీలో..

## కాళేశ్వరంపై బీఆర్ఎస్‌కు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉంది: పొంగులేటి

- కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి వివరణ ఇవ్వాలని సవాల్
- పేదల ఇళ్ల నిర్మాణమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వెల్లడి
- అసంపూర్తి ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తామని హామీ

**సిద్దిపేట, జూలై 5:** కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ నేతలు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సిద్దిపేటలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలను తీవ్రంగా

మిగతా 3వ పేజీలో..



## ప్రభుత్వ విప్‌లకు ప్రత్యేక కార్యాలయాలు

- శాసనసభ ప్రాంగణంలో ప్రారంభించిన మంత్రులు
- ప్రజలకు అందుబాటులో ఉండి బాధ్యతలు నిర్వర్తించాలని సూచన
- ప్రభుత్వ కార్యక్రమాల అమలులో సమన్వయ పాత్రపై దృష్టి

3






## ఇంటర్ సైన్స్ ప్రాక్టికల్స్‌లో కీలక మార్పులు

- ఫస్టియర్ విద్యార్థులకు కూడా ప్రాక్టికల్ పరీక్ష
- ల్యాబ్ మాన్యువల్స్ విడుదల చేసిన ఇంటర్ బోర్డు
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**హైదరాబాద్, జూలై 6:** తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా మండలి సైన్స్ విద్యార్థుల ప్రాక్టికల్ పరీక్షల విధానంలో కీలక మార్పులు చేసింది. కొత్త విధానం ప్రకారం ఇకపై ఇంటర్ ప్రథమ సంవత్సరం సైన్స్

మిగతా 2వ పేజీలో..

రూ.70 వేల లంచం తీసుకుంటూ
## చిక్కిన తహసీల్దార్

- చేర్యాల తహసీల్దార్ దిలీప్ నాయక్‌ను పట్టుకున్న ఏసీబీ
- భూ వినియోగ మార్పిడి అనుమతులకు లంచం డిమాండ్

2





## ట్రాన్స్‌ప్లాంట్ సేవలకు టిమ్స్ సిద్ధం

- అవయవ మార్పిడి కేంద్రంగా టిమ్స్ అభివృద్ధి
- అత్యాధునిక వైద్య సదుపాయాలను పరిశీలించిన మంత్రి
- ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే అత్యున్నత వైద్య సేవలే లక్ష్యం

**హైదరాబాద్, జులై 6:** సనత్‌నగర్‌లోని తెలంగాణ వైద్య విజ్ఞాన సంస్థ (టిమ్స్)ను అన్ని రకాల అవయవ మార్పిడి శస్త్రచికిత్సలకు కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. సోమవారం

మిగతా 2వ పేజీలో..

## బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే

- ఆగస్టు 6న హైదరాబాద్‌లో సామాజిక న్యాయ తెలంగాణ సాధన సభ
- రిజర్వేషన్ల ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం: కవిత
- అన్ని వర్గాలు ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని పిలుపు

2




## వివాహేతర సంబంధమే భర్త హత్యకు కారణం

- ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగానే హత్య చేసినట్లు వెల్లడి



2

## బాబు జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం

**హైదరాబాద్, జులై 6:**
మాజీ ఉపప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానేతగా ఆయన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. కేటీఆర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ దేశ చరిత్రలో విశిష్ట స్థానం సంపాదించుకున్న నాయకుడని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుందని, సమానత్వ సమాజ నిర్మాణానికి ఆయన చూపిన మార్గం ఆదర్శనీయమని పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొనడంతో పాటు కేంద్ర మంత్రిగా, ఉపప్రధానిగా ప్రజా సంక్షేమానికి విశేష సేవలు అందించారని కేటీఆర్ గుర్తు చేశారు. ప్రజాసేవకు అంకితమైన నాయకుడిగా ఆయన జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధి చెందితేనే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందనే సందేశాన్ని బాబు జగ్జీవన్‌రామ్ తన జీవితంతో చాటిచెప్పారని కేటీఆర్ పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఆయన ఆశయాలను ఆచరిస్తూ ప్రజాసేవలో మరింత నిబద్ధతతో పనిచేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.

# హమాలీలకు అండగా బీఆర్ఎస్

**హైదరాబాద్, జులై 6:**
హమాలీ కార్మికుల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌లోని మల్లాపూర్‌లో జరిగిన 18వ హమాలీ యూనియన్ మహాసభలో పాల్గొన్న ఆయన, హమాలీల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని తెలిపారు.
బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హమాలీల కూలీ రేట్లను గణనీయంగా పెంచామని కేటీఆర్ గుర్తు చేశారు. బస్తాకు రూ.8గా ఉన్న కూలీని రూ.26కు పెంచడంతో పాటు, ఐదేళ్లకోసారి కాకుండా రెండేళ్లకోసారి కూలీ రేట్ల సవరణ చేపట్టి కార్మికులకు ప్రయోజనం కల్పించామని చెప్పారు. హమాలీలకు ఆరోగ్య భద్రత, సంక్షేమ పథకాలు కూడా అమలు చేశామని పేర్కొన్నారు.రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించిన కేటీఆర్, కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి సాగునీటి విడుదలలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. రైతులకు నీరు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని, వ్యవసాయానికి అవసరమైన ఎరువులు, మద్దతు ధర, బోనస్ వంటి అంశాల్లో ప్రభుత్వం స్పందించాలని కోరారు. బీఆర్ఎస్ పాలనలో వ్యవసాయం, పారిశ్రామిక రంగం, హమాలీ కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చామని కేటీఆర్ తెలిపారు. రైతులు, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం తమ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని చెప్పారు. హమాలీలు ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధన కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.







## వివాహేతర సంబంధమే భర్త హత్యకు కారణం

- **భార్యతో కలిసి ఇద్దరు సహచరుల అరెస్ట్**
- **ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగానే హత్య చేసినట్లు వెల్లడి**
- **ప్రశాంత్ హత్య కేసును ఛేదించిన పోలీసులు**

**నిజామాబాద్, జులై 6:**
నిజామాబాద్ జిల్లాలో సంచలనం రేపిన ప్రశాంత్ హత్య కేసును పోలీసులు ఛేదించారు. వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడనే కారణంతో భార్య సంధ్య తన సహచరులు అనిల్, వెంకట సాయి అలియాస్ బంటితో కలిసి హత్యకు పాల్పడినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.
పోలీసుల దర్యాప్తు ప్రకారం, సంధ్యకు ఉన్న వివాహేతర సంబంధాన్ని ప్రశాంత్ తీవ్రంగా వ్యతిరేకించడంతో దంపతుల మధ్య తరచూ గొడవలు జరిగేవి. దీంతో అతడిని అడ్డుతొలగించాలని ముందుగానే పథకం రచించి హత్యకు కుట్ర పన్నినట్లు విచారణలో తేలిందని తెలిపారు.
మొదటి దాడి తర్వాత ప్రశాంత్ చికిత్స కోసం ఆస్పత్రిలో చేరగా, అక్కడ కూడా నిందితులు తమ కుట్రను అమలు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. చికిత్స పొందుతున్న సమయంలో టాయిలెట్ క్లీనర్ ద్రావణాన్ని ఇంజెక్ట్ చేసి హత్య చేసినట్లు దర్యాప్తులో బయటపడిందని పేర్కొన్నారు.
సాంకేతిక ఆధారాలు, సాక్ష్యాలు, విచారణలో లభించిన వివరాల ఆధారంగా సంధ్యతో పాటు అనిల్, వెంకట సాయిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితులు నేరాన్ని అంగీకరించినట్లు అధికారులు తెలిపారు. ముగ్గురిపై హత్యతో పాటు ఇతర సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి న్యాయస్థానం ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును ఛేదించిన పోలీసు బృందాన్ని ఉన్నతాధికారులు అభినందించగా, ఘటనకు సంబంధించిన ఇతర కోణాల్లో కూడా దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు.

## పర్యాటక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి: రేవంత్

మొదటిపేజీ తరువాయి
ప్రాజెక్టులను విస్తరించాలని, గుర్రంగూడ ఎకో పార్క్ తరహాలో మరిన్ని ఎకో పార్కులను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.
ఫ్యూచర్ సిటీ పరిధిలోని అటవీ ప్రాంతాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయడంతో పాటు అర్బన్ ఫారెస్ట్ నమూనాలో ప్రత్యేక ప్రాజెక్టులను చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఈ కార్యక్రమాల అమలును పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారిని నియమించాలని సూచించారు.
హైదరాబాద్ చారిత్రక వారసత్వాన్ని పర్యాటక రంగంతో అనుసంధానం చేసే దిశగా పురానాపూల్ హెరిటేజ్ బ్రిడ్జ్‌ను అభివృద్ధి చేయాలని సీఎం తెలిపారు. పర్యాటకులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి, అవసరమైతే ట్రాఫిక్‌ను మళ్లించే అంశాన్ని కూడా పరిశీలించాలని అధికారులకు సూచించారు. అలాగే డిసెంబర్‌లో నిర్వహించనున్న గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ ఏర్పాట్లను ఇప్పటి నుంచే ప్రారంభించి, వివిధ శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.



## రూ.70 వేల లంచం తీసుకుంటూ చిక్కిన తహసీల్దార్

- **చేర్యాల తహసీల్దార్ దిలీప్ నాయక్‌ను పట్టుకున్న ఏసీబీ**
- **భూ వినియోగ మార్పిడి అనుమతులకు లంచం డిమాండ్**
- **అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు**

**సిద్దిపేట, జులై 6:**
సిద్దిపేట జిల్లా చేర్యాల తహసీల్దార్ దిలీప్ నాయక్ అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు. వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చేందుకు అనుమతులు మంజూరు చేసే పేరుతో ఓ రైతు నుంచి రూ.70 వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. భూ వినియోగ మార్పిడి ప్రక్రియ పూర్తి చేయాలంటే లంచం ఇవ్వాలని తహసీల్దార్ డిమాండ్ చేసినట్లు బాధిత రైతు ఏసీబీకి ఫిర్యాదు చేశాడు. దీంతో అధికారులు పథకం ప్రకారం ఉచ్చుపన్ని రైతు ద్వారా లంచం ఇప్పించగా, నగదు స్వీకరిస్తున్న సమయంలోనే దాడి చేసి తహసీల్దార్‌ను అదుపులోకి తీసుకున్నారు. తహసీల్దార్ వద్ద నుంచి రూ.70 వేల నగదును స్వాధీనం చేసుకున్న ఏసీబీ అధికారులు అవసరమైన రసాయన పరీక్షలు నిర్వహించి కేసు నమోదు చేశారు. అనంతరం కార్యాలయంలోని పలు పత్రాలను పరిశీలించి కేసుకు సంబంధించిన కీలక ఆధారాలను సేకరించారు. తహసీల్దార్‌పై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ప్రజలు లంచం డిమాండ్ చేసిన అధికారులపై నిర్భయంగా ఫిర్యాదు చేయాలని సూచిస్తూ, దర్యాప్తు పూర్తయిన తర్వాత నిందితుడిని న్యాయస్థానం ముందు హాజరుపరుస్తామని వెల్లడించారు.

## హైడ్రా పేరుతో పేదల ఇండ్ల కూల్చివేత తగదు

**హైదరాబాద్, జులై 6:**
హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూల్చివేయడం తగదని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. హైదరాబాద్‌లో హైడ్రా అమలు చేస్తున్న చర్యలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న విధానాలపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. పేదల ఇండ్లను కూల్చి వారి జీవితాలను రోడ్డున పడేయడం ప్రభుత్వానికి తగిన పని కాదని పేర్కొన్నారు.
గత ప్రభుత్వాలు పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఆదుకునేందుకు చర్యలు తీసుకున్నాయని, ప్రస్తుతం మాత్రం హైడ్రా పేరుతో పేదల ఇండ్లను లక్ష్యంగా చేసుకుని కూల్చివేతలు చేపడుతున్నారని ఆరోపించారు. ఇలాంటి చర్యలు ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశాల్లో కూడా అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. హిట్లర్ నుంచి హైడ్రా అనే భావన తీసుకున్నట్లు ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలే ఆయన ఆలోచనా విధానాన్ని తెలియజేస్తున్నాయని ఎద్దేవా చేశారు.
హైడ్రా వ్యవహారాన్ని తాను మొదటి నుంచే వ్యతిరేకిస్తున్నానని ఈటల తెలిపారు. నాలుగు నెలలుగా ఈ అంశంపై పోరాడుతున్నప్పటికీ, ఇప్పుడు హైడ్రా చర్యలపై ప్రజలతో పాటు న్యాయస్థానాలు కూడా ప్రశ్నిస్తున్నాయని అన్నారు. రాజ్యాంగబద్ధంగా పనిచేయాల్సిన అధికారులు చట్టాలను పట్టించుకోకుండా వ్యవహరించడం సరికాదని విమర్శించారు.
హైడ్రా కమిషనర్ రంగనాథ్ తీరు పట్ల కోర్టు కూడా అసంతృప్తి వ్యక్తం చేసిందని ఈటల పేర్కొన్నారు. సెలవు రోజుల్లో ఇళ్ల కూల్చివేతలు చేపట్టడంపై కోర్టు తీవ్రంగా స్పందించిందని, చట్టాన్ని గౌరవించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గుర్తు చేశారు. అస్మత్‌పేటలో ఇల్లు కూల్చివేతతో ఒక మహిళ కన్నీరు పెట్టుకోవడం రాష్ట్రంలోని పేదల పరిస్థితికి అద్దం పడుతోందని అన్నారు.
రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు. ముఖ్యంగా జీహెచ్ఎంసీ ఎన్నికల్లో హైడ్రా కూల్చివేతలు ప్రధాన అంశంగా మారతాయని, పేదల ఆవేదనకు ఓటు రూపంలో సమాధానం వస్తుందని అన్నారు. ప్రజల సంక్షేమాన్ని పక్కనబెట్టి కూల్చివేతల రాజకీయాలు చేసే ప్రభుత్వానికి ప్రజలే తుది తీర్పు ఇస్తారని ఆయన స్పష్టం చేశారు.







## ఇంటర్ సైన్స్ ప్రాక్టికల్స్‌లో కీలక మార్పులు

మొదటిపేజీ తరువాయి
విద్యార్థులకు కూడా 15 మార్కులకు ప్రాక్టికల్ పరీక్ష నిర్వహించనుంది. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రస్తుతం అమలులో ఉన్న 15 మార్కుల ప్రాక్టికల్ విధానం కొనసాగుతుందని బోర్డు వెల్లడించింది.
థియరీ పరీక్షలు యథావిధిగా 60 మార్కులకే నిర్వహిస్తామని బోర్డు స్పష్టం చేసింది. ప్రథమ, ద్వితీయ సంవత్సరం ప్రాక్టికల్ పరీక్షలు రెండింటినీ బోర్డు నియమించిన బాహ్య పరీక్షాధికారుల పర్యవేక్షణలో నిర్వహించనున్నట్లు తెలిపింది.
కొత్త విధానానికి అనుగుణంగా ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ సబ్జెక్టులకు సంబంధించిన ల్యాబ్ మాన్యువల్‌స్‌ను అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. వీటిలో ప్రాక్టికల్ సిలబస్, నమూనా ప్రశ్నాపత్రాలు, నెలవారీ కార్యాచరణను పొందుపరిచింది. కళాశాలలు ప్రాక్టికల్ తరగతులను క్రమం తప్పకుండా నిర్వహించి, విద్యార్థులతో అన్ని ప్రయోగాలు పూర్తి చేయించాలని బోర్డు ఆదేశించింది.
ప్రథమ సంవత్సరం ప్రాక్టికల్ పరీక్షను గంటన్నర వ్యవధిలో నిర్వహించనున్నారు. పరీక్షకు హాజరయ్యే ప్రతి విద్యార్థి ప్రిన్సిపాల్ లేదా అధ్యాపకుడు ధృవీకరించిన ప్రాక్టికల్ రికార్డు పుస్తకాన్ని తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుంది. పరీక్షలు ముగిసిన వెంటనే మార్కులను బోర్డు నిర్దేశించిన గడువులోపు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించింది. ల్యాబ్‌లలో అవసరమైన పరికరాలు, రసాయనాలు, ఇతర సామగ్రి సిద్ధంగా ఉంచడంతో పాటు భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని పేర్కొంది. ప్రాక్టికల్ పరీక్షలకు సంబంధించిన అన్ని రికార్డులను కళాశాలలు భద్రపరచాలని ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశించింది. పరీక్షల నిర్వహణలో అక్రమాలు లేదా నిబంధనల ఉల్లంఘన జరిగితే సంబంధిత యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. కళాశాలల్లో ప్రాక్టికల్ తరగతులు, పరీక్షల నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాల్సిన పూర్తి బాధ్యత ప్రిన్సిపాల్‌లదేనని బోర్డు స్పష్టం చేసింది.

## ట్రాన్స్‌ప్లాంట్ సేవలకు టిమ్స్ సిద్ధం

మొదటిపేజీ తరువాయి
నిమ్స్, ఉస్మానియా, గాంధీ ఆస్పత్రులకు చెందిన ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్లతో కలిసి టిమ్స్‌ను సందర్శించిన మంత్రి, అక్కడి అత్యాధునిక వైద్య సదుపాయాలను పరిశీలించారు. ఆస్పత్రిలోని మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లు, శస్త్రచికిత్సకు ముందు, తర్వాత రోగుల కోసం ఏర్పాటు చేసిన వార్డులు, ఐసీయూలు, ఇతర వైద్య సౌకర్యాలను మంత్రి పరిశీలించారు. అనంతరం వైద్యులతో సమావేశమై ట్రాన్స్‌ప్లాంట్ సేవల విస్తరణ, భవిష్యత్ కార్యాచరణపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే అత్యున్నత స్థాయి వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.
టిమ్స్‌ను కిడ్నీ, కాలేయం, గుండెతో పాటు ఇతర అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహించే సమగ్ర వైద్య కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు మంత్రి తెలిపారు. ట్రాన్స్‌ప్లాంటేషన్ సేవలను మరింత విస్తరించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని చెప్పారు. ఇందుకు అవసరమైన సూచనలు అందించాలని వైద్యులను కోరారు.
టిమ్స్‌లో ట్రాన్స్‌ప్లాంట్ శస్త్రచికిత్సలకు అవసరమైన ఆధునిక ఆపరేషన్ థియేటర్లు, ఐసీయూలు, వైద్య పరికరాలు సిద్ధంగా ఉన్నాయని వైద్యులు వివరించారు. దశలవారీగా వివిధ అవయవ మార్పిడి శస్త్రచికిత్సలను ప్రారంభించేందుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. నిమ్స్‌లో ఆపరేషన్ థియేటర్ల కొరత కారణంగా పెండింగ్‌లో ఉన్న క్లిష్ట శస్త్రచికిత్సలను టిమ్స్‌లో నిర్వహించేలా కార్యాచరణ రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.
సనత్‌నగర్ టిమ్స్‌ను నిమ్స్ తరహాలో స్వయంప్రతిపత్తి కలిగిన వైద్య సంస్థగా అభివృద్ధి చేస్తామని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. టిమ్స్ సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే నిమ్స్, గాంధీ, ఉస్మానియా వంటి ప్రభుత్వ ఆస్పత్రులపై ఒత్తిడి తగ్గడంతో పాటు ట్రాన్స్‌ప్లాంట్, ఇతర క్లిష్ట శస్త్రచికిత్సల కోసం రోగులు ఎక్కువకాలం వేచి ఉండాల్సిన పరిస్థితి కూడా తగ్గుతుందని పేర్కొన్నారు.

# బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే

**హైదరాబాద్, జులై 6:**
బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో ఆగస్టు 6న హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా "సామాజిక న్యాయ తెలంగాణ సాధన సభ" పేరుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.
సోమవారం బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన బీసీ నాయకుల సమావేశంలో కవిత మాట్లాడుతూ, సామాజిక న్యాయ తెలంగాణ సాధనే తమ లక్ష్యమని అన్నారు. బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువస్తామని చెప్పారు. తెలంగాణ జాగృతి, తెలంగాణ రక్షణ సేన గత రెండేళ్లుగా జనాభా ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్ల కోసం ఉద్యమం కొనసాగిస్తున్నాయని కవిత పేర్కొన్నారు.
ఆగస్టు 6న జరిగే సభ ఈ ఉద్యమానికి కొత్త దిశానిర్దేశం చేస్తుందని, దేశవ్యాప్తంగా బీసీ హక్కుల కోసం పోరాటానికి బలాన్నిస్తుందని అభిప్రాయపడ్డారు.
బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపినప్పటికీ వాటి ఆమోదం కోసం ఆశించిన స్థాయిలో చర్యలు



కనిపించడం లేదని ఆమె విమర్శించారు. బీసీల హక్కుల విషయంలో కేంద్రం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. "మనమెంతో... మనకంత" అనే నినాదం ఆచరణలోకి రావాలంటే అన్ని వర్గాలు ఉద్యమానికి అండగా నిలవాలని కవిత పిలుపునిచ్చారు. బీసీలకు 50 శాతం రిజర్వేషన్ల సాధన కోసం ఆగస్టు 6న హైదరాబాద్‌లో జరిగే బహిరంగ సభకు ప్రజలు భారీగా హాజరై విజయవంతం చేయాలని కోరారు.





# కాళేశ్వరంపై బీఆర్ఎస్‌కు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉంది: పొంగులేటి

మొదటిపేజీ తరువాయి

తప్పుబట్టారు.
కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి భారీగా నిధులు ఖర్చు చేసినప్పటికీ, పేదలకు సొంత ఇళ్లు నిర్మించడంపై గత ప్రభుత్వం దృష్టి పెట్టలేదని మంత్రి విమర్శించారు. ప్రాజెక్టును నిర్మించింది, ప్రారంభించింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, ఇప్పుడు అదే ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు.
ఎన్డీఎస్ఏ సూచనల ప్రకారం ప్రాజెక్టులో నీటిని నిల్వ చేయడంపై పరిమితులు ఉన్నాయని గుర్తు చేసిన మంత్రి, ఈ విషయాలను పక్కనపెట్టి బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు వాస్తవాలకు విరుద్ధమని అన్నారు. కాళేశ్వరం నిర్మాణంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నారో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి వివరించాలని డిమాండ్ చేశారు. అవసరమైతే సభలో పూర్తి స్థాయి చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.
పేదల గృహాల నిర్మాణంపై కూడా మంత్రి స్పందించారు. బీఆర్ఎస్ హయాంలో ప్రారంభించి పూర్తి చేయని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మరమ్మతులు చేసి త్వరలోనే అర్హులైన లబ్ధిదారులకు అందజేస్తామని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గుడిసెలు లేని తెలంగాణ నిర్మాణమే ప్రభుత్వ సంకల్పమని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. అవసరమైన నిధులను సమకూర్చి పేదల గృహ కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు.

# గవర్నర్‌ను కలిసిన టెలిమెడిసిన్ సొసైటీ ప్రతినిధులు

- టెలిమెడిసిన్ సేవల విస్తరణపై చర్చ
- గ్రామీణ ప్రాంతాలకు నాణ్యమైన వైద్యం అందించడంపై దృష్టి
- సాంకేతికతతో ఆరోగ్య సేవలు మరింత చేరువ చేయాలని సూచన



**హైదరాబాద్, జులై 6:**

టెలిమెడిసిన్ సొసైటీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు రామచంద్ర విష్ణుభట్ట నేతృత్వంలోని ప్రతినిధుల బృందం సోమవారం హైదరాబాద్‌లోని లోక్‌భవన్‌లో గవర్నర్ శివప్రతాప్ శుక్లాను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో టెలిమెడిసిన్ సేవల విస్తరణ, సాంకేతికత ఆధారిత వైద్య సేవల అభివృద్ధిపై పలు అంశాలను చర్చించారు. టెలిమెడిసిన్ సేవల ద్వారా గ్రామీణ, మారుమూల ప్రాంతాల ప్రజలకు నిపుణులైన వైద్యుల సేవలను సులభంగా అందించవచ్చని ప్రతినిధులు గవర్నర్‌కు వివరించారు. ఆరోగ్య రంగంలో డిజిటల్ సాంకేతికత వినియోగాన్ని మరింత విస్తరించేందుకు చేపడుతున్న కార్యక్రమాలను కూడా వివరించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఆధునిక సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుందని గవర్నర్ అభిప్రాయపడినట్లు రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి. టెలిమెడిసిన్ సేవల విస్తరణ ద్వారా ప్రజారోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే అవకాశాలపై కూడా పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నారు. భవిష్యత్తులో టెలిమెడిసిన్ సేవలను మరింత విస్తరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కూడా సమావేశంలో చర్చించారు. కార్యక్రమంలో టెలిమెడిసిన్ సొసైటీకి చెందిన పలువురు సభ్యులు పాల్గొని, అనంతరం గవర్నర్‌తో జ్ఞాపికలు మార్చుకుని సమావేశాన్ని ముగించారు.

# సినీ నిర్మాత అనీష్ రెడ్డిపై చీటింగ్ కేసు

- రూ.40 లక్షల వ్యవహారంపై పోలీసులకు ఫిర్యాదు
- డబ్బులు తిరిగి ఇవ్వకుండా బెదిరింపులంటూ ఆరోపణ
- పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు

**హైదరాబాద్, జూలై 6:**

సినీ నిర్మాత వెంకట్ అనీష్ రెడ్డిపై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో చీటింగ్ కేసు నమోదైంది. నిర్మాత రజిత్ రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు మోసం సహా పలు నేరాల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఫిర్యాదుదారు రజిత్ రావు తెలిపిన వివరాల ప్రకారం, అనీష్ రెడ్డి అవసరాల కోసం మాజీ పోలీసు అధికారి ఏకే ఖాన్ కుమారుడి వద్ద నుంచి రూ.40 లక్షలు ఇప్పించినట్లు పేర్కొన్నారు. తన రుణాలు తీర్చుకున్న వెంటనే ఆ మొత్తాన్ని తిరిగి చెల్లిస్తానని అనీష్ రెడ్డి హామీ ఇచ్చినట్లు ఫిర్యాదులో వివరించారు. అయితే నిర్ణయించిన గడువు ముగిసినా డబ్బులు తిరిగి చెల్లించకుండా తప్పించుకుంటున్నారని, బకాయి గురించి ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారని రజిత్ రావు ఆరోపించారు. ఈ వ్యవహారంలో తనను మోసం చేశారని పేర్కొంటూ పోలీసులను ఆశ్రయించారు. ఫిర్యాదును పరిశీలించిన జూబ్లీహిల్స్ పోలీసులు అనీష్ రెడ్డిపై భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 318(4), సెక్షన్ 351(2)తో పాటు ఇతర సంబంధిత నిబంధనల కింద కేసు నమోదు చేశారు.





# సీఎం పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

- మేడారం అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి
- రైతులకు యూరియా కొరత లేకుండా చర్యలు
- అభివృద్ధి పనులు గడువులోగా పూర్తి చేయాలి: మంత్రి సీతక్క

**ములుగు, జులై 6:**

జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి, ముఖ్యమంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో వివిధ శాఖల పనుల పురోగతిని పరిశీలించారు. మేడారం ఆలయ అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ, ఐడీఓసీ పనులు, రామచంద్రపురం భూసర్వే, పైలాన్ నిర్మాణం, వర్షాల పరిస్థితులు, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై మంత్రి సమీక్ష నిర్వహించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని సూచించారు. మేడారం మాస్టర్ ప్లాన్ అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.
వ్యవసాయ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులకు యూరియా కొరత తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని మంత్రి పేర్కొన్నారు. ఎరువుల సరఫరాను సమర్థంగా నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ రహదారుల అభివృద్ధి పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తయిందని తెలిపారు.
ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నూతన కలెక్టరేట్, వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాల, కేంద్రీయ విద్యాలయం, పొట్లాపూర్ ఎత్తిపోతల పథకం, కరకట్టల నిర్మాణం, పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధి వంటి ప్రాజెక్టులకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సూచించారు.
జిల్లాలో చేపట్టిన ప్రధాన అభివృద్ధి పనులన్నింటినీ ఒకే శిలాఫలకంపై పొందుపరిచి ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించేలా కార్యాచరణ రూపొందించాలని మంత్రి సీతక్క తెలిపారు. జిల్లా అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొని అభివృద్ధి పనుల పురోగతిపై వివరాలు వెల్లడించారు.





# ప్రభుత్వ విప్‌లకు ప్రత్యేక కార్యాలయాలు

**హైదరాబాద్, జులై 6:**

తెలంగాణ ప్రభుత్వ విప్‌లుగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఎమ్మెల్యే వేముల వీరేశంలకు శాసనసభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యాలయాలను సోమవారం మంత్రులు ప్రారంభించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో విప్‌లు మరింత సమర్థంగా పనిచేస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. కార్యాలయాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రులు విప్‌లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో, శాసనసభ కార్యకలాపాల్లో సమన్వయం కల్పించడంలో విప్‌ల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు సమర్థవంతంగా విధులు నిర్వర్తించేందుకు అవసరమైన సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు. ప్రత్యేక కార్యాలయాల ఏర్పాటు వల్ల ప్రజల సమస్యలను వేగంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, ప్రభుత్వ పథకాల అమలును క్షేత్రస్థాయిలో మరింత సమర్థంగా పర్యవేక్షించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో విప్‌లు చురుకైన పాత్ర పోషించాలని, ప్రభుత్వ కార్యక్రమాల అమలులో నిరంతర సమన్వయంతో పనిచేయాలని మంత్రులు సూచించారు. ప్రజా సమస్యలను సకాలంలో పరిష్కరించే దిశగా ప్రత్యేక కార్యాలయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు. నూతన కార్యాలయాలను సందర్శించి విప్‌లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజాసేవలో మరింత విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# రూ.300 కోట్ల అక్రమాస్తుల కేసు.. డీఎస్పీ భీమ్‌రెడ్డి అరెస్ట్

మొదటిపేజీ తరువాయి

నాలుగు రోజుల క్రితం నిర్వహించిన సోదాల్లో భారీగా ఆస్తులు వెలుగులోకి వచ్చినప్పటికీ, భీమ్‌రెడ్డిని అరెస్ట్ చేయకుండా నోటీసులు ఇచ్చి పంపించడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. దీనిపై స్పందించిన ఏసీబీ అధికారులు, సోదాల సమయంలో ఆయన అనారోగ్యంతో ఉండటంతో అరెస్ట్ చేయలేదని వివరణ ఇచ్చారు.
తాజాగా భీమ్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్న అధికారులు, కేసుకు సంబంధించిన అంశాలపై విచారణ కొనసాగిస్తున్నారు. అక్రమాస్తుల వ్యవహారంలో మరిన్ని ఆధారాలను సేకరించే దిశగా దర్యాప్తు సాగుతున్నట్లు సమాచారం. భీమ్‌రెడ్డిని నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరచనున్న అధికారులు, విచారణ కోసం ఆయనను కస్టడీకి ఇవ్వాలని కోర్టును కోరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు విచారణలో వెల్లడయ్యే అవకాశం ఉంది.



# రష్యా వర్క్ పర్మిట్ వీసాల పేరుతో రూ.9.37 లక్షల మోసం

- ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేసిన మాచారెడ్డి పోలీసులు
- నగదు, పాస్‌పోర్టులు, మొబైల్, ద్విచక్రవాహనం స్వాధీనం

**కామారెడ్డి, జూలై 6:**

రష్యా వర్క్ పర్మిట్ వీసాలు ఇప్పిస్తామని నమ్మించి రూ.9.37 లక్షలు వసూలు చేసిన మోసగాళ్ల ముఠా గుట్టును మాచారెడ్డి పోలీసులు రట్టు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేసి, అతడి వద్ద నుంచి నగదు, పాస్‌పోర్టులు, మొబైల్ ఫోన్, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం, విదేశాల్లో ఉద్యోగాలు కల్పిస్తామని పలువురిని నమ్మించిన నిందితులు వారి నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేశారు. అనంతరం వీసాలు, ఉద్యోగాలు ఇప్పించకుండా మోసం చేసినట్లు బాధితుల ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చింది. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సాంకేతిక ఆధారాలు, ఇతర సమాచారంతో ప్రధాన నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి రూ.45 వేల నగదు, మూడు పాస్‌పోర్టులు, ఒక మొబైల్ ఫోన్, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ వ్యవహారంలో మరికొందరి ప్రమేయం ఉన్నట్లు భావిస్తున్న పోలీసులు ఆ దిశగా కూడా విచారణ కొనసాగిస్తున్నారు. విదేశీ ఉద్యోగాల పేరుతో జరుగుతున్న మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు. ప్రభుత్వ అనుమతులు పొందిన సంస్థల ద్వారానే విదేశీ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని, ఎలాంటి ధృవీకరణ లేకుండా డబ్బులు చెల్లించవద్దని హెచ్చరించారు. ఇలాంటి మోసాలపై సమాచారం తెలిసినా, బాధితులైనా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని కోరారు. విదేశీ ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.



# ప్రగతి ప్రాజెక్టుల అమలు వేగవంతం చేయాలి

- నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని ఆదేశం
- శాఖల మధ్య సమన్వయం పెంచాలని సూచన

**హైదరాబాద్, జూలై 6:**

రాష్ట్రంలో అమలవుతున్న ప్రగతి ప్రాజెక్టుల పురోగతిని వేగవంతం చేయాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో వివిధ శాఖల కీలక ప్రాజెక్టుల అమలును పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రస్తుతం అమలులో ఉన్న ప్రాజెక్టుల పురోగతి, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన ప్రధాన కార్యదర్శి, ప్రతి ప్రాజెక్టు నిర్ణీత గడువులో పూర్తయ్యేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. పనుల్లో జాప్యానికి కారణమయ్యే అంశాలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.
అభివృద్ధి కార్యక్రమాల అమలులో శాఖల మధ్య సమన్వయం మరింత మెరుగుపడాలని, పెండింగ్ అంశాలను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ పథకాల ఫలితాలు సకాలంలో అందేలా ప్రతి ప్రాజెక్టును నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ప్రగతి ప్రాజెక్టుల విజయవంతమైన అమలు రాష్ట్ర అభివృద్ధికి కీలకమని పేర్కొన్న రామకృష్ణారావు, నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొని తమ శాఖలకు సంబంధించిన ప్రాజెక్టుల పురోగతిని వివరించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా సమన్వయంతో పనిచేస్తూ అభివృద్ధి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ప్రధాన కార్యదర్శి మరోసారి ఆదేశించారు.





# హోటళ్లపై ఉక్కుపాదం మోపాలి..!

## ప్రజారోగ్యంతో చెలగాటం ఆడితే కఠిన శిక్షలే మార్గం

### హోటళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

కుళ్లిన ఆహార పదార్థాలు, బొద్దింకలు, చెత్తా చెదారం నిండిన కిచెన్, కాలం చెల్లిన ఆహార పదార్థాలు, ఇలా ఒక్కటేమిటీ అన్నీ కంపే. ఇటీవలి కాలంలో తెలంగాణ రాజధ్యాని ఘనత వహించిన హైదరాబాద్‌లో వరుస దాడుల్లో మన హోటళ్ల బండారం బయటపడింది. ఆకలితో నకనకలాడుతున్న వారంతా ఆవురావురుమని తింటున్న ఆహారపదార్థాలు కుళ్లిన, కాలం చెల్లిన పదార్థాలతో తయారు చేస్తున్నారని అధికారులు బయట పెట్టారు. ఎంతో నమ్మకంతో హోటల్‌కు వెళ్లిన వారికి ఇలాంటి తిండి పెడుతూ కోట్లు వెనకేసుకుంటున్న హోటళ్లను మూసేయాల్సిందే. వారిని వెనక ఉండి నడిపిస్తున్న రాజకీయ నాయకుల భరతం పట్టాల్సిందే.ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వారిని అస్సలు వదలకూడదు. ఎందుకంటే వీరి వండివారుస్తున్న తిండి వల్ల ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. కొత్త కొత్త జబ్బులు కొని తెచ్చుకుంటున్నారు. ఇవన్నీ గుర్తించి ఇలాంటి హోటల్ వాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటే తప్ప హైదరాబాద్ పరువు కాపాడుకోలేం. ఇటీవల నగరరంలో వరుసగా ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు చేసి వందల కేసులు నమోదు చేశారు. ప్రఖ్యాత హోటళ్లలోనే కంపు కొట్టేలా కిచెన్‌లు ఉంటున్నాయి. కుళ్లిన మాంసాన్ని ఫ్రీజర్‌లో పెట్టి వండి మన ముఖాన పడేస్తున్నారు. ఇకపోతే మేక మాంసంలో ఎద్దుమాసం కలిపి అమ్ముతున్న వారు హోటళ్లకు కూడా దానిని సరఫరా చేస్తున్నారు. ఇవన్నీ చూస్తుంటే హైదరాబాద్ హోటళ్లు అంటేనే భయమేసేలా దారుణమైన పరిస్థితి తయారయ్యింది. కొంతకాలం పాటు ఎవకవరు కూడా హోటల్‌కు వెళ్లకుండా ఉంటే వారు దారికొచ్చేలా ఉన్నారు. ప్ర.ంలో హైదరాబాద్ అంటే ఎంతో పేరుంది. పర్యాటక రంగంలో ప్రపంచంలో మంచి స్థానం సంపాదించుకుంది. అంతర్జాతీయ పెట్టుబడులన్నీ హైదరాబాద్‌లోనే పెడుతున్నారు. ఐటి రంగంలో బాగా విస్తరించింది. అనేక అంతర్జాతీయ కంపెనీలు ఇక్కడ ఉన్నాయి. దీంతో దేశవిదేశీయులు అనేకమంది ర ఓజూ హైదరాబాద్ సందర్శనకు వస్తుంటారు. ఇలాంటి ప్రతిభ ఉన్న భాగ్యనగరం కాస్తా మసకబారిపోతోంది. నగరంలోని హోటళ్లు, రెస్టారెంట్లు ఇలా కుళ్లిన, కాలం చెల్లిన ఆహార పదార్థాలను వండిపెడితే వారి ఆరోగయం ఏం కాను. మనం తినే ఆహారం పరిస్థితి దారుణంగా ఉ ందన్న నిజాలు దాడులతో తెలిసింది. ఇటీవలి కాలంలో వరుసగా ఆహార భద్రతా అధికారులు జరిపిన మెరుపు దాడుల్లో వెలుగుచూసిన దృశ్యాలు చూ స్తుంటే, మనం తింటున్నది ఆహారమా లేక విషమా అనే భయం కలుగుతోంది. ఒకవైపు పర్యాటక భాగ స్వామ్యాల గురించి చర్చలు జరుపుకుంటూనే, మరోవైపు మన నగరంలోని కనీస పరిశుభ్రతను కూడా కాపాడుకోలేక పోతున్నాం. ప్రజలు కూడా తమ పరిసరాలు కాపాడుకోవడం లేదు. నగరాన్ని చెత్తతో నింపి నరకకూపంగా మార్చేస్తున్నారు. ఇది రకమైన అభివృద్ధి అన్నది ప్రజలు ఆలోచించాలి. ట్రాఫిక్ జామ్‌లు, వరదలొస్తే నాలాలు పొంగడం, రోడ్లు చెరువులను తలపించడం, ఎక్కడ పడితే అక్కడ చెత్తకుప్పలు తలపించడం దారుణం కాక మరోటి కాదు. ఇలాంటి దుర్భర పరిస్థితులు మంచిదా అన్నది ప్రజలు కూడా ఆలోచన చేయాలి. ఇది ఖచ్చితంగా మన నగరాన్ని మనమే చేజేతులా నాశనం చేసుకుంటున్నామని గుర్తించాలి. హైదరాబాద్ నగరం గ్లోబల్ వేదికగా మారుతున్న వేళ ప్రజలుగా మనమంతా ఎలా ఉండాలో తెలుసుకోవాలి. అందమైన ఆకాశ హర్మ్యాలు ఉంటే సరిపోదు. ఇక్కడికి వచ్చే పర్యాటకులు హైదరాబాద్ అందాలను చూసి మురిసి పోవాల్సిందే. అలాగే పరిశుభ్రత కూడా ఇక్కడ ముఖ్యం. అలాగే ఇక్కడ దొరికే తిండి మంచిదనే భరోసా ఉ ండాలి. సామాన్యుడు కడుపు నిండా భోజనం చేసి, ఆరోగ్యంగా బయటకు వస్తాడనే భరోసా కల్పించడం పాలకుల ప్రాథమిక బాధ్యత. కానీ, నేడు పరిస్థితి దానికి విరుద్ధంగా ఉంది. అధికారులు దాడులు చేసిన ప్రతిసారీ గడువు ముగిసిన నిల్వలు, కుళ్ళిన మాంసం, అపరిశుభ్రమైన వంటశాలలు, ఎలుకలు, బొద్దింకల స్వైరవిహారం దర్శనమిస్తున్నాయి. ఇదంతా ఒకేరోజులో పుట్టుకొచ్చిన సమస్యలు కావు. సంవత్సరాల తరబడి వ్యవస్థలో పెనవేసుకుపోయిన అవినీతికి, అధికారుల నిర్లక్ష్యానికి, యజమానుల కాసుల కక్కుర్తికి నిదర్శనం. అధికారులు తనిఖీలు చేసి, ఏదో నామమాత్రపు జరిమానాలు విధించి, హోటల్ యజమానిని వదిలేయడం వల్ల వస్తున్న ఉపద్రవంగా గుర్తించాలి. హోటళ్లలో అపరిశుభ్రత, కాలం చెల్లిన పదర్థాలను వాడితే కఠిన చర్యలు ఉండాలి. అవసరమైతే ఆ హోటల్‌ను మూసేయాలి. జరిమానాలు విధించాఇ. హోటల్ నిర్వహణలో నిబంధనలు పాటించకపోతే, అది ప్రజారోగ్యంతో చెలగాటంగానే చూడాలి. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న నేరంగా పరిగణించి, అందుకు తగ్గట్లుగా కఠిన చర్యలు తీసుకోవాలి. ఆయా హోటళ్ల యజమానులను రక్షించే రాజకీయ దగుల్బాజీలను పట్టుకోవాలి. దాడులు జరిగినప్పుడు కొన్ని రోజులు హడావుడి చేయడం, ఆ తర్వాత మళ్లీ మామూలే అనిపించడం వల్లనే ఈ వ్యాపారస్తుల్లో ఏమాత్రం భయం ఉండటం లేదు. నిజానికి, మన నగరం ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా ఎదగాలంటే, హోటల్ పరిశ్రమలో కఠినమైన 'ఫుడ్‌సేఫ్టీ ఆడిట్ విధానాన్నితీసుకు రావాలి. నిబంధనలు అతిక్రమించిన హోటల్ లైసెన్స్ ను శాశ్వతంగా రద్దు చేయాలి. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటారన్న భయం కల్పించాలి. అప్పుడే మన హోటల్ వ్యవస్థ బాగుపడుతుంది. లేకుంటే ఇలాగే కుళ్లిన ఆహార పదార్థాలతో ప్రజల ప్రాణాలతో చెలగటం తప్పదు.

# పివోకేలో మళ్లీ నిరసనలు

- రోడ్డుపైకి వచ్చిన నిరసనకారులు
- పాక్ దళాల కాల్పుల్లో మరొకరు మృతి
- భారత్ సాయం కొందరి అభ్యర్థన

శ్రీనగర్, జూలై 6: పాకిస్థాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పాక్ ఆక్రమిత కశ్మీర్ లో నిరసనలు రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతున్నాయి. తాజా కాల్పుల్లో ఒకరు మృతి చెందినట్లు తెలుస్తోంది. ఆందోళన కారులను అణిచివేసేందుకు పాక్ కఠినంగా వ్యవహరిస్తోంది. తమ డిమాండ్లను నెరవేర్చకపోతే.. జులై 9న ఫైనల్ యాక్షన్‌ను ప్రారంభిస్తామని జమ్ముకశ్మీర్ జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ పాక్ సర్కారుకు అల్టిమేటం ఇచ్చింది. తమ నిరసనల్లో భాగం కావాలని పీఓకే ప్రజలు, ప్రవాస కశ్మీరీలకు పిలుపునిచ్చింది. ఆ రోజున పీఓకేలో పర్యటించాలని ఇస్లామిక్ కోఆపరేషన్ ఆర్గనైజేషన్, ఐరాస ప్రతినిధులు, అంతర్జాతీయ మీడియా, మానవహక్కుల సంఘాలను ఆహ్వానించింది. ఆ డెడ్‌లైన్ గడువు వరకు క్షమశిక్షణతో వ్యవహరించాలని తన మద్దతుదారులను కోరింది. పాక్ ప్రభుత్వ అణచివేతలు, పౌరుల హత్యలను అంతర్జాతీయ సమాజం గమనించాలని జేఏఏసీ అభ్యర్థించింది. నిరసల్లో భాగంగా ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులు అర్పించింది. సమాచార వ్యవస్థను పునరుద్ధరించాలని, ఆహారం, మందుల సరఫరాను అడ్డుకోవద్దని, నిర్బంధంలో ఉన్న తమ నాయకులను విడిచిపెట్టాలని, 38 పాయింట్ల ఒప్పందాన్ని అమలు చేయాలని జేఏఏసీ డిమాండ్ చేస్తోంది. ప్రజల డిమాండ్లకు తూటాలతో స్పందిస్తే.. తమకు ఇతర మార్గాలు ఉన్నాయని పాక్ ప్రభుత్వాన్ని మరోసారి హెచ్చరించింది. కాగా.. జేఏఏసీ నేత సర్దార్ అమన్ ఖాన్ మాట్లాడినట్లు ఉన్న ఓ వీడియో ప్రస్తుతం



నెట్టింట వైరల్ అవుతోంది. 'మాకు భారత్ సహాయం కావాలి. ఆహారపదార్థాలు, నిత్యావసరాల కొరత ఉంది. మానవతా సాయం అందించండి' అని ఆయన కోరినట్టుగా ఆ వీడియోలో ఉండటం గమనార్హం. నిరసనలను కఠినంగా అణచివేస్తోన్న పాక్.. ఆర్థిక దిగ్బంధనాన్ని విధించిదని అందులో ఆరోపించారు. పరిస్థితులు మరింత దిగజారితే పౌరులు భారత్‌కు వచ్చేందుకు వీలుగా నియంత్రణ రేఖ వెంట సరిహద్దును తెరవాలని అమన్ ఖాన్ విజ్ఞప్తి చేశారు. గత కొన్నిరోజులుగా పీఓకేలో పాక్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆందోళనలకు మద్దతు ఇస్తున్న జేఏఏసీని పాక్ ప్రభుత్వం ఉగ్రవాద వ్యతిరేక చట్టం కింద నిషేధించింది. ఈ కమిటీకి చెందిన 600 మంది నాయకులు, కార్యకర్తలను భద్రతా బలగాలు అరెస్టు చేశాయి. నిరసనకారులను అణచివేయడానికి పీఓకేలోకి వెళ్తున్న నిత్యావసర సరకులు, ఆహార పదార్థాలు, అత్యవసర మందులను ప్రభుత్వం అడ్డుకుంది.

# తాజ్ మహల్ వివాదం

- కేంద్రం, ఏఎస్ఐకు హైకోర్టు నోటీసులు
- 'తేజో మహాలయ' పిటిషన్‌పై వివరణ కోరిన అలహాబాద్ హైకోర్టు
- సర్వే, ఫొటోగ్రఫీకి అనుమతి కోరిన హిందూ పక్షం
- కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని కేంద్రం, ఏఎస్ఐకి ఆదేశాలు



**ఉత్తర్‌ప్రదేశ్:** ప్రపంచ వింతల్లో ఒకటైన తాజ్ మహల్ వివాదానికి సంబంధించి అలహాబాద్ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. తాజ్ మహల్ ప్రాంగణంలో శివాలయం ఉందంటూ దాఖలైన 'తేజో మహాలయ' పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన న్యాయస్థానం.. దీనిపై కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని కేంద్ర ప్రభుత్వం, ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియాలకు నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో నాల్గవ ప్రతివాదిగా ఉన్న పంకజ్ కుమార్ వర్మాకు సైతం కోర్టు నోటీసులు పంపింది. 'అగ్రేశ్వర్ మహాదేవ్ నాగనాథేశ్వర్ తేజో మహాలయ' ఆలయానికి సంబంధించిన అంశంపై హిందూ పక్షం కోర్టును ఆశ్రయించింది. తాజ్ మహల్ లోపల సమగ్ర సర్వే నిర్వహించేందుకు, అలాగే లోపలి భాగాలను ఫొటోగ్రఫీ చేసేందుకు అనుమతి ఇవ్వాలని పిటిషనర్లు తమ పిటిషన్‌లో కోర్టును కోరారు. అంతకుముందు ఇదే వివాదానికి సంబంధించి తాజ్ మహల్‌లో సర్వే నిర్వహించాలన్న విజ్ఞప్తిని ఆగ్రా జిల్లా కోర్టు తిరస్కరించింది. దాంతో, జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ప్రముఖ న్యాయవాది హరి శంకర్ జైన్ అలహాబాద్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ రోహిత్ రంజన్ అగర్వాల్ ధర్మాసనం.. ఈ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం, ఏఎస్ఐల నుంచి వివరణ కోరింది. కేంద్ర ప్రభుత్వం, ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా దాఖలు చేయబోయే కౌంటర్ అఫిడవిట్ల ఆధారంగా.. తాజ్ మహల్‌లో సర్వేకు అనుమతి ఇవ్వాలా? వద్దా? అనే కీలక అంశంపై అలహాబాద్ హైకోర్టు తదుపరి నిర్ణయం తీసుకోనుంది.

# ఎంపీలకు లోక్‌సభ సెక్రటేరియట్ కీలక హెచ్చరిక!

- మంత్రులు సమాధానం చెప్పే వరకు వివరాలు గోప్యంగా ఉంచాలని ఆదేశం
- ప్రశ్నోత్తరాల సమయానికి ముందే లీక్ చేస్తే నిబంధనల ఉల్లంఘనే

**ఢిల్లీ:** పార్లమెంట్ సభ్యులకు లోక్‌సభ సెక్రటేరియట్ కీలక హెచ్చరిక జారీ చేసింది. సభలో అడిగే పార్లమెంట్ ప్రశ్నల సమాధానాల వెల్లడిపై కఠిన ఆంక్షలు విధించింది. సభలో సంబంధిత మంత్రులు అధికారికంగా సమాధానం ఇచ్చే వరకు ఆయా వివరాలను 'అత్యంత గోప్యంగా' ఉ ంచాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. సభలో ప్రశ్నోత్తరాల సమయం ముగియకుండా ఆ సమాధానాలను ఎట్టి పరిస్థితుల్లోనూ బయటకు వెల్లడించకూడదని స్పష్టం చేసింది. త్వరలో ప్రారంభం కానున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల (వీశీఅంశీశీఅ ూవంంఱశీఅ) నేపథ్యంలో ఎంపీలందరికీ ఈ నిబంధనలను గుర్తుచేస్తూ లోక్‌సభ సెక్రటేరియట్ ఒక ప్రకటన విడుదల చేసింది. మంత్రులు ఇచ్చే లిఖితపూర్వక సమాధానాలను సభాపతి (స్పీకర్) టేబుల్‌పై ఉంచే వరకు వాటిని రహస్యంగా ఉ ంచాల్సిందేనని సెక్రటేరియట్ స్పష్టం చేసింది. సభలో మంత్రులు అధికారికంగా సమాధానం చెప్పిన తర్వాతే ఆ వివరాలను మీడియాకు లేదా ప్రజలకు తెలపాలని సూచించింది. సభలో మంత్రులు ఇచ్చే సమాధానాల తుది రూపమే పార్లమెంట్ అధికారిక రికార్డుల్లోకి వెళు ందని ఈ సందర్భంగా గుర్తుచేసింది. సోషల్ మీడియా, మీడియా లీక్‌లపై సీరియస్.. గత సమావేశాల సందర్భాలలో కొందరు ఎంపీలు తమ ప్రశ్నలకు ప్రభుత్వం నుంచి వచ్చిన సమాధానాలను ముందే మీడియాకు, అలాగే సోషల్ మీడియా వేదికల్లో పంచుకోవడంపై లోక్‌సభ సెక్రటేరియట్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. నిబంధనల ప్రకారం.. లోక్‌సభలో ఉ దయం 11 గంటల నుంచి 12 గంటల వరకు, అలాగే రాజ్యసభలో మధ్యాహ్నం 12 గంటల నుంచి 1 గంట వరకు ప్రశ్నోత్తరాల సమయాన్ని (ుబవర్‌ఱశీఅ ఎశీబతీ) కేటాయించడం జరుగుతుంది. ఈ నిర్ణీత ప్రశ్నోత్తరాల



సమయం ముగిసేలోపు ఎలాంటి సమాధానాలను బయటకు లీక్ చేసినా, అది పార్లమెంటరీ నిబంధనల ఉల్లంఘనే అవుతుందని లోక్‌సభ సెక్రటేరియట్ ఎంపీలను గట్టిగా హెచ్చరించింది.

# ఇక భారత్‌కు రప్పించడమేనా?

- నీరవ్ మోదీ అప్పగింతకు మార్గం సుగమం

**లండన్:** పంజాబ్ నేషనల్ బ్యాంక్ పరిధిలో జరిగిన వేల కోట్ల రూపాయల భారీ రుణ మోసం, మనీలాండరింగ్ కేసుల్లో ప్రధాన నిందితుడైన వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీని భారత్‌కు అప్పగించే ప్రక్రియకు ఉన్న అన్ని రకాల న్యాయపరమైన అడ్డంకులు పూర్తిగా తొలగిపోయాయి. తన అప్పగింతను సవాల్ చేస్తూ నీరవ్ మోదీ దాఖలు చేసిన ఆఖరి పిటిషన్‌ను ఫ్రాన్స్‌లోని స్ట్రాస్‌బర్గ్‌లో ఉన్న 'యూరోపియన్ కోర్ట్ ఆఫ్ హ్యూమన్ రైట్స్' నిర్ద్వంద్వంగా తిరస్కరించింది. దీంతో ఆయనను భారత అధికారులకు అప్పగించే తుది పరిపాలనా ప్రక్రియను బ్రిటన్ ప్రభుత్వం అధికారికంగా ప్రారంభించేందుకు పూర్తి మార్గం సుగమమైంది. భారత ప్రభుత్వం 2018 ఆగస్టులో నీరవ్ మోదీపై నేరపూరిత కుట్ర, నమ్మకద్రోహం, మోసం, అవినీతి, మనీలాండరింగ్, నిధుల దుర్వినియోగం, ఒప్పంద ఉల్లంఘన వంటి తీవ్రమైన అభియోగాలు నమోదు చేసింది. ఆ వెంటనే ఇంటర్‌పోల్ కూడా ఆయనపై అంతర్జాతీయ రెడ్ కార్నర్ నోటీసు జారీ చేసింది. అయితే, నీరవ్ మోదీ తన అప్పగింతను అడ్డుకోవడానికి, ఆలస్యం చేయడానికి యూకే న్యాయవ్యవస్థలో అందుబాటులో ఉన్న అన్ని లీగల్ ఆప్షన్లను ఉపయోగించుకున్నారు. బ్రిటన్ దేశీయ కోర్టుల్లో అన్ని ప్రయత్నాలూ విఫలం కావడంతో, ఆఖరి ప్రయత్నంగా 2026 ఏప్రిల్‌లో ఆయన యూరోపియన్ కోర్ట్ ఆఫ్ హ్యూమన్ రైట్స్‌ను ఆశ్రయించారు. భారత్ ఇచ్చిన జైలు భద్రతా హామీలపై కోర్టు సంతృప్తి.. భారత్‌కు అప్పగిస్తే అక్కడి జైళ్లలో తనకు ప్రాణహాని లేదా అమానవీయ ప్రవర్తన ఎదురవుతుందంటూ నీరవ్ మోదీ తరపు న్యాయవాదులు వాదించారు. అయితే, ముంబైలోని ఆర్థర్ రోడ్ జైలు భద్రత, ఖైదీల పట్ల వ్యవహరించే తీరుపై భారత ప్రభుత్వం ఇచ్చిన దౌత్యపరమైన హామీలు అత్యంత సంతృప్తికరంగానే ఉన్నాయని ఇప్పటికే యూకే హైకోర్టు స్పష్టం చేసింది. డిఫెన్స్ బ్రోకర్ సంజయ్ భండారీ కేసులో మానవతా దృక్పథంతో అప్పగింతను నిరాకరించిన తీర్పును నీరవ్ మోదీ ఇక్కడ ఉ దహరించినప్పటికీ.. బ్రిటన్ కోర్టు ఆ వాదనను తోసిపుచ్చింది. 2026 మార్చిలో లండన్ హైకోర్టు (కింగ్స్ బెంచ్ డివిజన్) కూడా ఈ కేసును తిరిగి



పునఃసమీక్షించాలన్న నీరవ్ మోదీ అభ్యర్థనను కొట్టివేసింది.

### ఏ క్షణంలోనైనా భారత్‌కు నీరవ్ మోదీ!

తాజాగా ఈసీహెచ్‌ఆర్ కూడా నీరవ్ మోదీ అప్పీల్‌ను తిరస్కరించడంతో ఆయన లీగల్ పోరాటం పూర్తిగా ముగిసిందని, కేసు ఇప్పుడు ఎగ్జిక్యూటివ్ (పరిపాలనా) దశకు చేరుకుందని అంతర్జాతీయ దౌత్య వర్గాలు వెల్లడించాయి. 2019 మార్చిలో లండన్‌లో అరెస్ట్ అయినప్పటి నుంచి ప్రస్తుతం లండన్‌లోని వాండ్స్‌వర్త్ జైలులో ఖైదీగా ఉన్న నీరవ్ మోదీని భారత్‌కు తరలించేందుకు బ్రిటన్ అధికారులు పరిపాలనాపరమైన ఏర్పాట్లను ముమ్మరం చేశారు.

# వాయు కాలుష్యం – నేటి సంక్షోభం, రేపటి తరాల భవిష్యత్తు

**స్వచ్ఛమైన గాలిని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత**




**రాజముద్ర న్యూస్:** మానవ జీవితానికి అత్యంత అవసరమైన ప్రకృతి వరాలలో గాలి మొదటి స్థానంలో ఉంటుంది. మనిషి ఆహారం లేకుండా కొన్ని రోజులు, నీరు లేకుండా కొన్ని గంటలు జీవించగలడు. కానీ స్వచ్ఛమైన గాలి లేకుండా కొన్ని నిమిషాలు కూడా జీవించడం సాధ్యం కాదు. అందుకే స్వచ్ఛమైన గాలిని జీవనాధారంగా భావిస్తారు. అయితే నేటి ఆధునిక యుగంలో అభివృద్ధి పేరుతో ప్రకృతిపై పెరుగుతున్న ఒత్తిడి వాయు కాలుష్యాన్ని తీవ్రమైన సమస్యగా మార్చింది. పట్టణాల్లో పెరుగుతున్న వాహనాల సంఖ్య, పరిశ్రమల విస్తరణ, విద్యుత్ ఉత్పత్తి కోసం శిలాజ ఇంధనాల వినియోగం, చెత్త మరియు ప్లాస్టిక్‌ను బహిరంగంగా కాల్చడం, నిర్మాణ పనుల వల్ల ఎగిసే దుమ్ము, అడవుల నరికివేత వంటి కారణాల వల్ల వాతావరణంలో హానికర వాయువులు, సూక్ష్మ ధూళికణాలు పెరుగుతున్నాయి. ఇవి గాలి నాణ్యతను దెబ్బతీసి ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతున్నాయి. వాయు కాలుష్యం వల్ల ముందుగా ప్రభావితమయ్యేది మన ఆరోగ్యమే. ఉబ్బసం, బ్రాంకైటిస్, ఊపిరితిత్తుల వ్యాధులు, గుండె సంబంధిత సమస్యలు, అలర్జీలు, కంటి మంటలు వంటి అనేక అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు మరియు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు ఎక్కువ ప్రమాదంలో ఉంటారు. కాలుష్యం వల్ల వైద్య ఖర్చులు పెరగడంతో పాటు ప్రజల జీవన నాణ్యత కూడా తగ్గిపోతోంది. ఇది కేవలం ఆరోగ్య సమస్య మాత్రమే కాదు; పర్యావరణ సమస్య కూడా. గ్రీన్‌హౌస్ వాయువుల పెరుగుదల వల్ల భూతాపం అధికమవుతోంది. వాతావరణ మార్పుల కారణంగా అధిక ఉష్ణోగ్రతలు, అసాధారణ వర్షాలు, కరువు, వరదలు, తుఫానులు వంటి ప్రకృతి వైపరీత్యాలు తరచుగా సంభవిస్తున్నాయి. పంటల దిగుబడి తగ్గడం, జీవవైవిధ్యం దెబ్బతినడం, నీటి వనరులపై ప్రభావం పడడం వంటి పరిణామాలు దేశ ఆర్థిక వ్యవస్థను కూడా ప్రభావితం చేస్తున్నాయి. వాయు కాలుష్యాన్ని తగ్గించడం అసాధ్యం కాదు. ప్రభుత్వం కాలుష్య నియంత్రణ చట్టాలను కఠినంగా అమలు చేయాలి.

1).పరిశ్రమలు ఆధునిక కాలుష్య నియంత్రణ పరికరాలను ఉపయోగించాలి.
2).పునరుత్పాదక ఇంధనాలైన సౌర, పవన శక్తి వినియోగాన్ని విస్తరించాలి.
3).ప్రజా రవాణాను మరింత బలోపేతం చేసి వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించే చర్యలు తీసుకోవాలి.
4).విద్యుత్ వాహనాలను ప్రోత్సహించడం కూడా అవసరం.
5).ప్రజల భాగస్వామ్యం లేకుండా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం సాధ్యం కాదు.
6).ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలి. చెత్త, ప్లాస్టిక్ లేదా వ్యవసాయ అవశేషాలను బహిరంగంగా కాల్చకుండా శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించాలి.

విద్యుత్‌ను పొదుపుగా వినియోగించడం, కాలుష్యం తక్కువగా ఉండే జీవనశైలిని అలవర్చుకోవడం, పర్యావరణ అవగాహన కార్యక్రమాల్లో పాల్గొనడం వంటి చిన్నచిన్న చర్యలు పెద్ద మార్పుకు దారి తీస్తాయి. విద్యాసంస్థలు కూడా పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలి. విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ప్రేమను పెంపొందించాలి. పాఠశాలలు, కళాశాలల్లో మొక్కల పెంపకం, పరిశుభ్రత కార్యక్రమాలు, పర్యావరణ క్లబ్బులు, అవగాహన ర్యాలీలు నిర్వహించడం ద్వారా బాధ్యతాయుతమైన పౌరులను తీర్చిదిద్దవచ్చు. స్వచ్ఛమైన గాలి విలాసవంతమైన సౌకర్యం కాదు; అది ప్రతి మనిషి ప్రాథమిక హక్కు. ప్రకృతిని నాశనం చేస్తే చివరికి నష్టపోయేది మనిషే. అభివృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణ రెండూ సమానంగా సాగినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది. రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన భూమిని అందించాలంటే నేడు మనం బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. "చెట్లను పెంచుదాం... కాలుష్యాన్ని తగ్గిద్దాం... స్వచ్ఛమైన గాలితో ఆరోగ్యవంతమైన భారతాన్ని నిర్మిద్దాం."

## కోనాయిగూడెంలో ఎస్ ఎఫ్ సి నిధులతో కాగితాలపైనే రోడ్ల పనులు

- ఎస్ ఎఫ్ సి నిధులపై కలెక్టర్ కి ఫిర్యాదు
- పని జరగకుండానే తప్పడు ఎంబిలతో బిల్లులు.. విచారణకు సర్పంచ్ ఫిర్యాదు





**ఖమ్మం రాజముద్ర న్యూస్:** ప్రజాధనంతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు కాగితాలకే పరిమితమయ్యాయి. నేలకొండపల్లి మండలం కోనాయిగూడెం గ్రామంలో 2022లో ఎస్ ఎఫ్ సి నిధులతో చేపట్టిన రోడ్ల పనుల్లో భారీ అవకతవకలు జరిగాయని గ్రామ సర్పంచ్ కోటి సైదిరెడ్డి ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఖమ్మం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

**ఏ పనీ జరగలేదు..**
**బిల్లులు మాత్రం డ్రా అయ్యాయి**

2022లో ఎస్ ఎఫ్ సి నిధుల ద్వారా గ్రామంలో వివిధ రోడ్లకు మట్టి పోసే పనులకు సుమారు లక్ష రూపాయలు కేటాయించినట్లు రికార్డుల్లో చూపించారు. కానీ వాస్తవంగా ఒక్క రోడ్డుకు కూడా మట్టి తోలేదని సర్పంచ్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. పనులు చేయకుండానే తప్పుడు కొలతలు నమోదు చేసి ఎం బి లు సృష్టించి బిల్లులు డ్రాచేశారని ఆయన ఆరోపించారు.

**సీసీ రోడ్లకే మళ్లీ బిల్లులు**

ఫిర్యాదులోని వివరాల ప్రకారం.. బిల్లులు చూపించిన కొన్ని రోడ్లు ఇప్పటికే సీసీ రోడ్లుగా ఉన్నాయి. మరికొన్ని రోడ్లకు ఒక్క మట్టి తట్ట కూడా పోసిన గుర్తులు లేవు. ఈ విషయం గ్రామస్తులందరికీ తెలిసిందేనని సర్పంచ్ పేర్కొన్నారు.

**అధికారులు, నాయకుల కుమ్మక్కు**

అప్పటి సర్పంచ్ భర్త ఓ దినపత్రిక మండల రిపోర్టర్‌గా ఉండటంతో అధికారులను ప్రభావితం చేశారని ఆరోపించారు. పంచాయతీరాజ్ శాఖ డిఈఈ, ఏఈ, మరియు ఇతర అధికారులు కలిసి కుమ్మక్కై తప్పుడు రికార్డులు సృష్టించి ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

**వెంటనే విచారణ జరపాలి**

ప్రభుత్వ నిధులు దుర్వినియోగమైన ఈ వ్యవహారంపై వెంటనే ఉన్నతాధికారులు విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ కోటి సైదిరెడ్డి డిమాండ్ చేశారు. ప్రజాధనం దుర్వినియోగంపై నిజాలు నిగ్గు తేలాలని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణలో డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**



**వికారాబాద్, రాజముద్ర న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ లు, ఏ.ఈ.ఆర్.ఓ లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 25వ తేదీ నుండి ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ తుది దశకు చేరుకుందని తెలిపారు. పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలను ఓటర్లు వివరాలు నమోదు చేసిన పిదప తిరిగి తీసుకొని సంబంధిత బిఎల్ఓ యాప్ లో డిజిటైజేషన్ చేపట్టాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలలో ఓటర్ల వివరాల నమోదుకు వాలంటీర్లను ఉపయోగించుకొని ఓటర్లకు సహాయ పడాలని తెలిపారు. డిజిటైజేషన్ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జూలై 20 వ తేదీ నాటికి పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. డిజిటైజేషన్ పూర్తయిన తర్వాత పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియ చేపట్టాలని, ఒక పోలింగ్ కేంద్రంలో 1 వేయి 200 ఓటర్లకు మించి ఉండకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటర్లు ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా తప్పుడు సమాచారం సమర్పిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. డిజిటైజేషన్ ప్రక్రియలో బూత్ స్థాయి అధికారులకు సూపర్వైజర్లు, వాలంటీర్లు సహాయం అందించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ జిల్లాలో నేటి వరకు 99 శాతం ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ చేయడం జరిగిందని, 2.67 శాతం డిజిటైజేషన్ పూర్తయిందని, వచ్చే సోమవారం నాటికి 50 శాతం డిజిటైజేషన్ పూర్తి చేస్తామని, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ పకడ్బందీగా చేపడతామని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు, బూత్ స్థాయి ఏజెంట్లకు కార్యాచరణ ప్రకారంగా సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం విజయవంతం చేసేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటాచారి, డి.ఆర్.ఓ స్వర్ణ లత, ఆర్.డి.ఓ వాసు చంద్ర, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# "ఏక్ దేశ్ మే దో నిషాన్ నహీ చలేంగే"

- డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ స్ఫూర్తి
- అనంతు ఉపేందర్ గౌడ్
- నేలకొండపల్లిలో డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు - బీజేపీ నివాళులు



**ఖమ్మం రాజముద్ర న్యూస్:** భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు, దేశ సమగ్రత కోసం ప్రాణాలు అర్పించిన మహానేత డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతిని నేలకొండపల్లిలో ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి బిజెవైఎం ఖమ్మం జిల్లా అధ్యక్షులు అనంతు ఉపేందర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అనంతు ఉపేందర్ గౌడ్ మాట్లాడుతూ డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ త్యాగాన్ని కొనియాడారు. "డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ కేవలం 33 ఏళ్ల వయసులోనే కలకత్తా విశ్వవిద్యాలయానికి అత్యంత పిన్న వయస్కుడైన వైస్-ఛాన్సలర్‌గా బాధ్యతలు చేపట్టి విద్యా రంగంలో సంస్కరణలు తెచ్చారు. బెంగాల్ విభజనను అడ్డుకుని పశ్చిమ బెంగాల్‌ను భారత్‌లో ఉంచడంలో కీలక పాత్ర పోషించారు. స్వాతంత్ర్యం తర్వాత మొదటి మంత్రివర్గంలో పరిశ్రమలు మరియు సరఫరాల శాఖ మంత్రిగా దేశ పారిశ్రామిక విధానానికి పునాది వేశారు" అని తెలిపారు.నెహ్రూ–లియాఖత్ ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ మంత్రి పదవికి రాజీనామా చేసిన మొదటి వ్యక్తి ఆయనేనని, ఆ తర్వాత 1951లో RSS మద్దతుతో "భారతీయ జనసంఘ్" ను స్థాపించారని చెప్పారు. అదే పార్టీ నేడు భారతీయ జనతా పార్టీగా ఎదిగిందన్నారు. "ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్ ఔర్ దో నిషాన్ నహీ చలేంగే"★ అంటూ ఆర్టికల్ 370ను వ్యతిరేకిస్తూ, పర్మిట్ లేకుండా కాశ్మీర్‌లో అడుగుపెట్టి 1953 జూన్ 23న అనుమానాస్పద స్థితిలో మరణించారని గుర్తు చేశారు. భారత సమగ్రత కోసం ప్రాణత్యాగం చేసిన అపర దేశభక్తుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బి జె పీ సీనియర్ నాయకులు భవనాసి దుర్గారావు, మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, ఉపాధ్యక్షులు పురాణం దివాకర్, కొండా హర్షవర్ధన్, నాయకులు సూరెపల్లి జ్ఞానరత్నం, షేక్ షర్ఫుద్దీన్, సయ్యద్ మోహినుద్దీన్, గెల్లా చక్రపాణి, ఎలిగేటి గిరి, పుట్టా సత్యనారాయణ, పిట్టల సూరిబాబు, తేజావత్ నాగరాజు, కాళంగి వెంకటేశ్వర్లు, గెల్లా నాగసాయి, బానోత్ శ్రీనివాసరావు, మహేష్★ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**రామారెడ్డి రాజముద్ర న్యూస్:** రామారెడ్డి మండల కేంద్రంలో ఇటీవల మంగలి రామస్వామి అనారోగ్య కారణంతో మరణించడంతో ఆయన ఆర్థిక పరిస్థితి చూచి చలించి గ్రామస్తులు వారి కుటుంబానికి 27 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో చిట్టిబాబు, మైపాల్, గుర్జ కుంట స్వామి, రాజారెడ్డి, నర్సారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వాచ్మెన్ నియమకానికి దరఖాస్తు ఆహ్వానం

**రామారెడ్డి రాజముద్ర న్యూస్:** కేజీబీవీ రామారెడ్డి నందు డే వాచ్ ఉమెన్ నియామకము కొరకు పదవ తరగతి ఉత్తీర్ణులైన మహిళలు 18 సంవత్సరాలు నిండి 45 సంవత్సరాల లోపు గల వారు మాత్రమే అర్హులు. సమర్పించవలసిన సర్టిఫికెట్స్ ఎస్ఎస్సి మార్క్స్ మెమో రెసిడెన్స్ సర్టిఫికెట్ లేదా ఆధార్ కార్డ్, బోనఫైడ్ సర్టిఫికెట్ జులై 10వ తేదీ సాయంత్రం 4:30 వరకు ఆసక్తిగలవారు కేజీబీవీ రామారెడ్డి నందు దరఖాస్తులు సమర్పించవలని మండల విద్యాశాఖ అధికారి ఆనందరావు తెలిపారు.

## వికారాబాద్ ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జిగా బి. లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్

**మర్యాదపూర్వకంగా కలిసిన వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**



**వికారాబాద్, రాజముద్ర న్యూస్:** వికారాబాద్ జిల్లా ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బి. లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్ ను వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి ఎస్పీ పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆపరేషన్ ముస్కాన్ బృందాలతో సమన్వయ సమావేశం

- అక్రమ రవాణాను అరికట్టడంలో అప్రమత్తంగా వ్యవహరించాలి
- తప్పిపోయిన వారిని సంరక్షకులకు చేర్చడంలో మానవీయ దృక్పథంతో పనిచేయాలి
- వికారాబాద్ జిల్లా ఎస్పీస్నేహ మెహ్రా




**వికారాబాద్, రాజముద్ర న్యూస్:** వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆపరేషన్ ముస్కాన్ బృందాలతో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత అధికారులు, సిబ్బందికి ఎస్పీ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ జిల్లాలో మానవ అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టడంలో ఏ హెచ్ టి యు బృందాలు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలి. ఎక్కడైనా అనుమానాస్పద కదలికలు కనిపించిన వెంటనే స్పందించి, అలాంటి ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలి. సమాజంలో అత్యంత నిస్సహాయులైన మహిళలు, చిన్నారుల రక్షణకు మనం అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా వీధులు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, హోటళ్లు తదితర ప్రాంతాల్లో బాల కార్మికులుగా మారుతున్న చిన్నారులను గుర్తించి వారిని రక్షించేందుకు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని జిల్లాలో మరింత పకడ్బందీగా అమలు చేయాలన్నరు. వివిధ కారణాల వల్ల తప్పిపోయిన లేదా అనాథలుగా మారిన చిన్నారులను గుర్తించి, వారిని సురక్షితంగా వారి తల్లిదండ్రులు లేదా సంరక్షకుల వద్దకు చేర్చడంలో పోలీసులు, సంబంధిత శాఖలు కేవలం చట్టపరంగానే కాకుండా మానవీయ దృక్పథంతో కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్‌లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వకుండా ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేసి ఆశించిన ఫలితాలను సాధించాలని ఎస్పీ ఆదేశించారు. ఈ ప్రత్యేక సమావేశంలో అదనపు ఎస్పీ రాజేష్ మీనా, డీసీఆర్ బీ డీఎస్పీ జానయ్య, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, వికారాబాద్ డీఎస్పీ అంజయ్య, పరిగి, మోమిన్‌పేట్, ధరూర్, కొడంగల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఏ హెచ్ టి యు ఇన్‌స్పెక్టర్ లు ఎస్.కె. అన్వర్ పాషా, సి డబ్ల్యూ సి చైర్‌పర్సన్ వెంకటేశం, సభ్యులు ప్రకాష్, డి ఎల్ ఎస్ ఏ సభ్యులు వెంకటేశం, డీసీపీయూ ఇన్‌చార్జ్ శ్రీకాంత్, షఫీ, చైల్డ్‌లైన్ రాజు నాయక్, లీగల్ సెల్ నుంచి నరేష్ కుమార్, సఖి సెంటర్ ఇన్‌చార్జి యశోద, సాధన ఎన్జీవో ప్రతినిధులు నర్సింలు, గౌరీ, విద్యాశాఖ నుంచి శ్రీదేవి, ఆరోగ్య శాఖ నుంచి డాక్టర్ నిఖిల్ ( సి ఏ ఎస్ ), డి ఆర్ డి ఏ డీపీఎం నర్సింలు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉచితముగా కుక్కలకు రేబిస్ టీకాలు

- రేబిస్ వ్యాక్సిన్ కుక్కలకు తప్పనిసరిగా ఇప్పించాలి
- వికారాబాద్ జిల్లా పశు వైద్య అధికారి సదానందం



**వికారాబాద్, రాజముద్ర న్యూస్:** సోమవారం వికారాబాద్ జిల్లా పశు వైద్యశాల కేంద్రంలో కుక్కలకు ఉచితముగా రేబిస్ టీకాలు వికారాబాద్ జిల్లా పశువైద్యాధికారి సదానందం ఆధ్వర్యంలో వేయడం జరిగింది. జోనోసిస్ అనేది పశువుల నుండి మనుషులకు సోకే వ్యాధి అని అన్నారు. ఇందులో కుక్కలు, కోతులు, పిల్లలు ఉంటాయని తెలిపారు. వీటికి వచ్చే వ్యాధి మనుషులకు కూడా వస్తుందని మనుషులు తగు జాగ్రత్తలు ఉండి కుక్కలకు రేబిస్ వ్యాక్సిన్ తప్పనిసరిగా ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది హాజీ, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## సలకం చెరువు వివాదం: ఫాతిమా ఓవైసీ ఎడ్యుకేషనల్ క్యాంపస్‌పై హైకోర్టు కీలక ఆదేశాలు




**హైదరాబాద్, జూలై 6:** సలకం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో ఫాతిమా ఓవైసీ ఎడ్యుకేషనల్ క్యాంపస్‌కు సంబంధించిన కేసును తెలంగాణ హైకోర్టు విచారిస్తోంది. కోర్టు సంబంధిత ప్రభుత్వ శాఖలు అయిన రెవెన్యూ, ఇరిగేషన్, జీహెచ్‌ఎంసీ తదితర అధికారులు భూ రికార్డులు, ఎఫ్‌టీఎల్ మ్యాపులు, నిర్మాణ అనుమతులు మరియు ఇతర సంబంధిత పత్రాలను నిర్దేశిత గడువులో సమర్పించాలని ఆదేశించింది. క్యాంపస్ నిర్మాణాలకు అనుమతులు ఎలా మంజూరయ్యాయనే అంశంపై కూడా పూర్తి వివరాలతో వివరణ ఇవ్వాలని సూచించింది. కేసు తుది తీర్పు వెలువడే వరకు వివాదాస్పద ప్రాంతంలో కొత్త నిర్మాణాలు చేపట్టరాదని గతంలో జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులు కొనసాగుతున్నాయి. అలాగే 2026–27 విద్యా సంవత్సరానికి చేపట్టే అడ్మిషన్లు కేసు తుది తీర్పుకు లోబడి ఉంటాయని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ విషయాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులకు తెలియజేసేలా క్యాంపస్‌లో స్పష్టమైన నోటీసులు ప్రదర్శించాలని యాజమాన్యాన్ని ఆదేశించింది. ఇటీవల జరిగిన విచారణలో, వివాదాస్పద ప్రాంగణంలో 2026–27 విద్యా సంవత్సరానికి 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు నిర్వహించేందుకు అనుమతి ఇవ్వలేదని పాఠశాల విద్యాశాఖ కోర్టుకు తెలిపింది. అయితే ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ కోర్సుల అనుమతులు ఉన్నత విద్యాశాఖ పరిధిలో ఉంటాయని వివరించింది. కాగా, ఫాతిమా కాలేజీని వెంటనే కూల్చివేయాలని తెలంగాణ హైకోర్టు తుది ఆదేశాలు జారీ చేసినట్లు అధికారిక సమాచారం ప్రస్తుతం లేదు. ఈ కేసు ఇంకా హైకోర్టులో విచారణలోనే ఉంది.

# రెక్కలు వచ్చిన ధరలు.. కనిపించని నియంత్రణ

**నేలకొండపల్లి గ్రామాల్లో కిరాణా షాపుల దోపిడీ**



**ఖమ్మం రాజముద్ర న్యూస్:** ఉదయాన్నే కూలీకి వెళ్లే కూలీ.. సాయంత్రం ఇంటికి వచ్చి కిలో పప్పు, అరలీటర్ నూనె కొందామంటే జేబు ఖాళీ అవుతోంది. బియ్యం ధర, కూరగాయల ధర, కిరాణా ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి. దీనికి తోడు కొలతల్లోనూ మోసం. అడిగే వారు లేరు, చెప్పే వారు లేరు. ఇదే నేడు నేలకొండపల్లి మండల పరిధిలోని గ్రామాల్లో నిత్యం కనిపిస్తున్న దృశ్యం.

**ఆకాశాన్నంటుతున్న ధరలు**

గత కొన్ని నెలలుగా నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయి. పట్టణాల్లో ఒక రేటు, గ్రామాల్లో మరో రేటు. కిరాణా షాపు యజమానులు తమ ఇష్టానుసారం ధరలు నిర్ణయిస్తున్నారు. పప్పు, నూనె, పంచదార, సబ్బులు.. ఏ వస్తువు తీసుకున్నా ఎంఆర్‌పి కంటే రూ.10 నుంచి రూ.30 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. "ఈ రేటుకే తీసుకోవాలి. తీసుకోకపోతే లేదు" అని నిలదీసి మాట్లాడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కరువు, పంట నష్టాలతో అల్లాడుతున్న కష్టజీవులపై ఇది మరో పెనుభారం.

**త్రాసులోనూ మోసం - కనిపించని అధికారులు**

ధరల దోపిడీ ఒక్కటే కాదు. చాలా కిరాణా దుకాణాల్లో త్రాసులు, బరువుల కొలతలు సరిగా లేవు. కిలోకు 100 గ్రాములు తక్కువ కొలుస్తున్నా ప్రశ్నించే వారు లేరు. ధరల నియంత్రణ, కొలతల తనిఖీ బాధ్యత ఉన్న ఫుడ్ ఇన్‌స్పెక్టర్, పౌరసరఫరాల శాఖ అధికారులు నెలల తరబడి గ్రామాల వైపు రావడం లేదు. వారి నిర్లక్ష్యమే వ్యాపారులకు అలుసుగా మారింది. తనిఖీలు లేవు, జరిమానాలు లేవు.. దీంతో కిరాణా షాపులు "దోపిడీ కేంద్రాలు"గా మారాయి.

**అమాయక ప్రజల గోడు**

రోజుకు రూ.400, రూ.500 సంపాదించే వ్యవసాయ కూలీ, నిర్మాణ కార్మికుడు.. నెల జీతం మొత్తం కిరాణాకే సరిపోతోంది. పిల్లల చదువులు, ఇంటి ఖర్చులు ఎలా చూసుకోవాలో అర్థం కావడం లేదు. అధికారులకు ఫిర్యాదు చేయాలన్నా "ఎవరు వింటారు? ఎవరు వస్తారు?" అనే నిస్పృహ ప్రజల్లో ఉంది. వ్యాపారుల దోపిడీకి, అధికారుల నిర్లక్ష్యానికి అమాయక జనం బలవుతున్నారు.

**పరిష్కారం ఏమిటి?**

ఆకస్మిక తనిఖీలు:జిల్లా కలెక్టర్, పౌరసరఫరాల అధికారులు వెంటనే మండలంలోని ప్రతి గ్రామంలోని కిరాణా షాపులపై ఆకస్మిక దాడులు చేయాలి. ధరల జాబితా: ప్రతి షాపు ముందు నిత్యావసరాల ధరల జాబితాను తప్పనిసరిగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలి. త్రాసుల తనిఖీ: లీగల్ మెట్రాలజీ అధికారులతో త్రాసుల కొలతలను పరిశీలించి, తప్పుడు త్రాసులు స్వాధీనం చేసుకోవాలి.ప్రజా ఫిర్యాదు వ్యవస్థ: 1967 టోల్‌ఫ్రీ నెంబర్, జిల్లా కంట్రోల్ రూమ్ నెంబర్లను ప్రతి గ్రామంలో ప్రచారం చేయాలి.ప్రభుత్వం "పేదల సంక్షేమం" అని చెబుతుంది. కానీ పేదవాడి కడుపు కొట్టే ఈ దోపిడీని అరికట్టకపోతే ఆ మాటలకు అర్థం ఉండదు. అధికారులు ఇప్పటికైనా కళ్లు తెరవాలి. లేకుంటే ప్రజలే కలిసి రోడ్డెక్కి తమ గొంతు వినిపించాల్సి వస్తుంది. "ఆకలి చావుల కంటే, దోపిడీ చావు ఎక్కువ బాధిస్తుంది" – ఇది నేడు నేలకొండపల్లి గ్రామాల్లో వినిపిస్తున్న ప్రతి కుటుంబం గొంతు.

## సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన బోర్డులను ఏర్పాటు చేయాలి

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**




**వికారాబాద్, రాజముద్ర న్యూస్:** ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఐడిఓసి మీటింగ్ హాల్ నందు వికారాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. సుధాకర్ లాల్ సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకుంటున్న వివిధ చర్యలను వివిధ శాఖల మధ్య సమన్వయం గురించి వివరించారు. ముఖ్యంగా ఈ కాలంలో ప్రబలే మలేరియా, డెంగ్యూ నివారణ, నియంత్రణకు తీసుకోవలసిన వివిధ జాగ్రత్తల గురించి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మలేరియా డెంగ్యూ వివిధ సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రభుత్వ కార్యాలయాలలో, సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ లలో అవగాహన కల్పించే బోర్డులను ఏర్పాటు చేయించాల్సిందిగా డి ఎం హెచ్ ఓ ను ఆదేశించారు. ఈ సమన్వయ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ ట్రైని కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూర్ జిల్లా పరిషత్ సీఈవో సుధీర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఐ డి ఓ సి లో ఏర్పాటుచేసిన దోమలు పెరిగే ప్రదేశాలైన వాడి పరవేసిన కొబ్బరి బొండాలు, పగిలిన మట్టి కుండలు, పాత టైర్లు, ప్లాస్టిక్ వస్తువులు వంటివి ఏర్పాటు చేసిన అవగాహన శిబిరాన్ని సందర్శించారు.

## నిషేధిత బీటీ-3 పత్తి నాటితే కఠిన చర్యలు

**మండల వ్యవసాయ అధికారి నారెడ్డి సీతారామరెడ్డి హెచ్చరిక**



**ఖమ్మం రాజముద్ర న్యూస్:** ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా నిషేధిత బీటీ–3 పత్తి విత్తనాలను సాగు చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తిరుమలాయపాలెం మండల వ్యవసాయ అధికారి నారెడ్డి సీతారామ రెడ్డి రైతులను హెచ్చరించారు. సోమవారం మండల పరిధిలోని టెట్టెలపాడు, దమ్మాయిగూడెం గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఆయా గ్రామాల సర్పంచుల సమక్షంలో పత్తి సాగు చేసిన రైతులను కలిసి క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా బీటీ–3 పత్తి సాగు వల్ల కలిగే నష్టాలను రైతులకు వివరించారు. దీనిపై స్పందించిన స్థానిక రైతులు.. తాము మొదట బీటీ–3 పత్తి వేయాలని భావించినప్పటికీ, వ్యవసాయ శాఖ ముందుగానే ఇచ్చిన సూచనలు, అవగాహన వల్ల ఆ ఆలోచనను విరమించుకున్నట్లు ఏఓకు తెలిపారు. అధికారుల మాటలు విని నిషేధిత విత్తనాలకు దూరంగా ఉన్నందుకు రైతులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**రేపటిలోగా 100% సబ్సిడీతో పత్తి విత్తనాలు!**

ఇప్పటివరకు వివిధ కారణాల వల్ల పత్తి సాగు చేయలేకపోయిన రైతులు అధైర్యపడాల్సిన అవసరం లేదని ఏఓ సూచించారు. అలాంటి వారు హెచ్‌డీపీఎస్ విధానంలో పత్తి సాగు చేసుకునేందుకు వ్యవసాయ శాఖ ద్వారా 100 శాతం సబ్సిడీతో విత్తనాలను అందిస్తున్నట్లు ప్రకటించారు. అర్హులైన రైతులు రేపటి (మంగళవారం) లోపల ఈ సబ్సిడీ విత్తనాలను పొంది, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిర్ర నర్సమ్మ ఏఈఓ రైతులు తదితరులు పాల్గొన్నారు

**నకిలీలపై నిఘా ఉంచండి..**

గ్రామాల్లో తిరుగుతూ ఎవరైనా నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుమందులు లేదా నకిలీ ఎరువులు విక్రయిస్తూ గుర్తిస్తే వెంటనే వ్యవసాయ అధికారులకు లేదా పోలీస్ శాఖకు సమాచారం అందించాలని రైతులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వంచే నిషేధించబడిన ఏ రకమైన విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు వాడినా ఉపేక్షించేది లేదని, విక్రయదారులతో పాటు వాడే వారిపై కూడా చట్టప్రకారం కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు ఆసియా, ప్రదీప్‌లతో పాటు స్థానిక సర్పంచులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## మహనీయులలో దేశానికి అత్యంత ఎక్కువ సేవలందించిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్

**మహాజన సోషలిస్ట్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పి ఆనంద్**



**వికారాబాద్, రాజముద్ర న్యూస్:** భారత మాజీ ఉప ప్రధాని స్వాతంత్ర సమరయోధుడు రాజకీయ దురంధరుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 40 వ వర్ధంతి సందర్భంగా సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా మహాజన సోషలిస్ట్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ మాట్లాడుతూ అణగారిన కులంలో ఒక కు గ్రామంలో జన్మించిన బాబు జగ్జీవన్ రామ్ బాల్యం దశలో పాఠశాలలోకి కనీసం ప్రవేశం కూడా సరిగా లేనటువంటి రోజులలో చదువుకొని విద్యార్థి నాయకునిగా రాజకీయ నాయకునిగా అతి చిన్న వయసులోనే దేశానికి స్వాతంత్రం రాకుంటే ముందే ముందస్తుగా ఏర్పడ్డ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ప్రయాణం ఈ దేశంలో మనం కొలుస్తున్న మహనీలలో అత్యంత ఎక్కువ కాలం దేశానికి సేవలు అందించిన ఏకైక వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. ఈ దేశంలో కరువుతో ఏ వ్యక్తిని కూడా చావనీయనని హరిత విప్లవానికి నాంది పలికి కరువును తరిమితోలిన గొప్ప నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అంతే కాకుండా రక్షణ మంత్రిగా ఉండి బంగ్లాదేశ్ విముక్తి ప్రదాతగా నిలిచి బంగ్లాదేశ్ దేవుడు లాగా కొలిచే వ్యక్తిగా వాళ్ళ మన్ననలు పొందిన వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. ఎన్నో కార్మిక చట్టాలు ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ కాలం పార్లమెంట్ సభ్యునిగా పనిచేసిన మొదటి వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఈ సందర్భంగా ప్రతి యువత ఆయన ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాల్సిన అవసరం కచ్చితంగా ఉందని, ప్రతి యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావలసిందిగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహనీయుల ఉత్సవ కమిటీ సభ్యులు వివిధ ప్రజా సంఘాల నాయకులు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ డిజిటైజేషన్ వేగవంతం చేయాలి

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**




**వికారాబాద్, రాజముద్ర న్యూస్:** ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణలో డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతంగా చేయాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు సోమవారము సాయంత్రం అన్ని మండలాల తహసిల్దార్లు తో జూమ్ సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మంగళవారం నుండి వారము రోజులలో ప్రత్యేక సమగ్ర సవరణ డిజిటైజేషన్ వంద శాతం పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ పకడ్బందిగా చేపట్టాలని, ఎన్యుమరేషన్ ఫారాలలో ఓటర్ల వివరాల నమోదుకుస్తానికంగా ఉండే వాలంటీర్ల సహాయం తీసుకొని పూర్తి చేయాలనీ ఆదేశించారు. ఎన్యుమరేషన్ ఫారాలను తిసుకొని గ్యాప్స్ అన్ని పిలప్ చేయాలనీ, బి ఎల్ ఓ లు, సూపర్ వైజర్లు ఎస్ ఐ ఆర్ పై ద్రుష్టి సారించి పూర్తి చేయాలనీ ఆదేశించారు. ఈ సమావేశములో అదనపు కలెక్టర్ (రెవెన్యు) వెంకటా చారి, డి ఆర్ ఓ స్వర్ణలత, ఆర్ డి ఓ వాసు చంద్ర తదితరులు ఉన్నారు.

# భరోసా టీం సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం

- పలు చట్టాలపై తక్షణ సహాయం కొరకు అవగాహన
- కౌన్సిలింగ్ పునరావాసం కల్పించిన పై ముందుకు సాగాలి
- కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి
- వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



**వికారాబాద్, రాజముద్ర న్యూస్:** వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో భరోసా టీం, సంబంధిత అధికారులతో ప్రత్యేక సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, లైంగిక వేధింపులు, గృహ హింస, పోక్సో (పోక్సో) చట్టం పరిధిలోకి వచ్చే కేసుల్లో బాధితులకు భరోసా కేంద్రాల ద్వారా తక్షణ సహాయం, రక్షణ, న్యాయం అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు. బాధితులకు కేవలం చట్టపరమైన సహాయమే కాకుండా, వారికి అవసరమైన వైద్య సేవలు, కౌన్సిలింగ్ పునరావాసం కల్పించడంలో అన్ని విభాగాలు సమన్వయంతో ముందుకు సాగాలని ఆమె స్పష్టం చేశారు. కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, నేరస్థులకు తగిన శిక్ష పడేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బాధితుల్లో ధైర్యాన్ని నింపేందుకు భరోసా కేంద్రం ఒక దిక్సూచిలా పనిచేయాలని ఆమె అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమిస్తూ, ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూడటమే మన ప్రాధాన్యత కావాలని ఎస్పీ స్నేహ మెహ్రా ఈ సమావేశంలో తెలిపారు.ఈ ప్రత్యేక సమావేశంలో అదనపు ఎస్పీ రాజేష్ మీనా, డీసీఆర్ బీ డీఎస్పీ జానయ్య, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, వికారాబాద్ డీఎస్పీ అంజయ్య, పరిగి, మోమిన్‌పేట్, ధరూర్, కొడంగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఏహెచ్‌టీయూ ఇన్స్పెక్టర్ ఎస్.కె. అన్వర్ పాషా, భరోసా సెంటర్ ఇంచార్జి శ్వేత, సిడబ్ల్యుసి చైర్‌పర్సన్ వెంకటేశం, సభ్యులు ప్రకాష్, డిఎల్ఎస్ఎ సభ్యులు వెంకటేశం, డిసిపియు ఇంచార్జ్ శ్రీకాంత్, షఫీ, చైల్డ్ లైన్ రాజు నాయక్, లీగల్ సెల్ నుండి నరేష్ కుమార్, సఖి సెంటర్ ఇంచార్జి యశోద, సాధన ఎన్జీవో నర్సింలు, గౌరీ, ఎడ్యుకేషన్ జిసిడివో శ్రీదేవి, హెల్త్ డిపార్ట్మెంట్ నుండి డాక్టర్ నిఖిల్ (సి ఎ ఎస్), డి ఆర్ డి ఎ డీపీఎం నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# బ్రెజిల్‌పై స్టన్నింగ్ విక్టరీ



## నార్వేను గెలిపించిన హాలాండ్

**న్యూజెర్సీ:** ఫిఫా వరల్డ్‌కప్‌లో సంచలనం నమోదు అయ్యింది. అయిదు సార్లు ప్రపంచ కప్ విజేత బ్రెజిల్.. రౌండ్16లో ఓటమి పాలైంది. న్యూజెర్సీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో 2–1 గోల్స్ తేడాతో నార్వే విజయం సాధించి క్వార్టర్స్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఫిఫా వరల్డ్‌కప్‌లో నార్వే క్వార్టర్స్‌కు ప్రవేశించడం ఇదే మొదటిసారి. స్టార్ ప్లేయర్ ఎర్లింగ్ హాలాండ్ అద్భుతమైన గేమ్‌తో ఆకట్టుకున్నాడు. అతను రెండు గోల్స్ చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. 1990 వరల్డ్‌కప్ తర్వాత రౌండ్16లో బ్రెజిల్ ఓడిపోవడం ఇదే మొదటిసారి. ఈ వరల్డ్‌కప్‌లో అద్భుత ఫామ్‌లో ఉన్న హాలాండ్ మరోసారి అదే దూకుడు ప్రదర్శించాడు. టోర్నమెంట్‌లో ఆరు, ఏడవ గోల్స్ తన ఖాతాలో వేసుకున్నాడు. అయితే టోర్నీలో గోల్డెన్ బూట్ రేసులో ఎంబాప్పే, మెస్సీతో సమంగా హాలాండ్ నిలిచాడు. 25 ఏళ్ల ఆ స్ట్రయికర్ మరో కీలకమైన మైలురాయి చేరుకున్నాడు. నార్వే తరపున 54 మ్యాచుల్లో 62 గోల్స్ చేశాడు. నార్వే తరపున ఆడిన చివరి 14 మ్యాచుల్లో హాలాండ్ మొత్తం 27 గోల్స్ చేసి తన ఫామ్‌ను చాటుకున్నాడు. ఈ మ్యాచ్‌లో హాలాండ్ 79, 90వ నిమిషాల్లో రెండు గోల్స్ చేశాడు. ఇక బ్రెజిల్ తరపున నేమార్ 90 నిమిషంలో గోల్ చేశాడు. వాస్తవానికి ఆరంభంలో బ్రెజిల్‌కు పెనాల్టీ దొరికింది. కానీ నార్వే గోల్‌కీపర్ ఓర్జన్ నైలాండ్ అద్భుతంగా సేవ్ చేయడంతో.. గోల్ చేసే అవకాశాన్ని ఆ జట్టు కోల్పోయింది. దాదాపు రెండో అర్ధ భాగం చివరి దశ వరకు రెండు జట్లు హోరాహోరీగా పోరాడాయి. జూలై 11వ తేదీన క్వార్టర్స్‌లో ఇంగ్లండ్‌తో నార్వే తలపడనున్నది.



# భారత్-ఏ ఘనవిజయం

### గుర్నూర్‌కు పది వికెట్లు

**గాలె:** శ్రీలంక పర్యటనలో భారత్–ఏ జట్టు అదరగొట్టింది. ఇరుజట్ల మధ్య ఆదివారం ముగిసిన రెండో అనధికారిక టెస్టులో భారత్–ఏ.. శ్రీలంక–ఏపై 10 వికెట్ల తేడాతో గెలిచింది. తొలి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు పడగొట్టిన భారత పేసర్ గుర్నూర్ బ్రర్.. రెండో ఇన్నింగ్స్‌లో (6/68) ఆరు వికెట్లు తీసి పర్యాటక జట్టుకు ఘనవిజయాన్ని అందించాడు. నాలుగో రోజు తొలి ఇన్నింగ్స్‌ను 543/9 వద్ద భారత్ డిక్లేర్డ్ చేయగా రెండో ఇన్నింగ్స్‌లో లంకేయులు 209 రన్స్‌కే కుప్పకూలారు. 36 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని జురెల్ సేన వికెట్లేమీ కోల్పోకుండానే ఛేదించింది.

# ప్రమాదంలో టీమిండియా బ్యాటింగ్

## ముందు ఆ 'వైభవ్'ను తీసేయండి..

### సంజూ శాంసన్‌ను పక్కనబెట్టడంపై మహమ్మద్ కైఫ్ తీవ్ర అసంతృప్తి

### టాప్ ఆర్డర్‌లో ఆరుగురు లెఫ్ట్ హ్యాండర్లా? టీమ్ మేనేజ్‌మెంట్‌పై మాజీ క్రికెటర్ విమర్శలు





**ముంబై:** భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య జరిగిన రెండో టీ–20 మ్యాచ్‌లో సంజూ శాంసన్ స్థానంలో కేవలం 15 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీని అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేయించడం క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. మొన్నటి టీ–20 ప్రపంచ కప్ విజయంలో కీలక పాత్ర పోషించిన శాంసన్ లాంటి సీనియర్, ఫామ్‌లో ఉన్న ఆటగాడిని తుది జట్టు నుంచి తప్పించడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వివాదాస్పద నిర్ణయంపై భారత మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా స్పందిస్తూ.. టీమ్ మేనేజ్‌మెంట్ తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ప్రస్తుత భారత జట్టు బ్యాటింగ్ లైనప్ కూర్పును కైఫ్ విశ్లేషించారు. అరంగేట్రం చేసిన వైభవ్ సూర్యవంశీ, ఓపెనర్ అభిషేక్ శర్మ ఇద్దరూ ఎడమచేతి వాటం (లెఫ్ట్ హ్యాండర్స్) బ్యాటర్లేనని ఆయన గుర్తుచేశారు. భారత టాప్–7 బ్యాటింగ్ లైనప్‌లో ఏకంగా ఆరుగురు ఎడమచేతి వాటం ఆటగాళ్లే ఉండటం వ్యూహాత్మకంగా జట్టుకు ఎంతమాత్రం శ్రేయస్కరం కాదని కైఫ్ అభిప్రాయపడ్డారు. ఇద్దరు లెఫ్ట్ హ్యాండర్లే ఓపెనింగ్‌కు వస్తే, ప్రత్యర్థి జట్టు ఆరంభంలోనే ఆఫ్ స్పిన్నర్లను రంగంలోకి దించి భారత్‌పై సులభంగా ఒత్తిడి పెంచగలదని హెచ్చరించారు. రెండో టీ–20 మ్యాచ్‌లో ఇంగ్లాండ్ పార్ట్–టైమ్ ఆఫ్ స్పిన్నర్ విల్ జాక్స్ బౌలింగ్‌లోనే వైభవ్ సూర్యవంశీ స్టంప్ అవుట్ అవ్వడమే దీనికి ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొన్నారు. గతంలో ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ ఓపెనింగ్ చేసినప్పుడు కూడా ఇదే సమస్య వల్ల పెద్ద భాగస్వామ్యాలు నమోదు కాలేదని గుర్తుచేసిన కైఫ్.. ఇది రాబోయే మ్యాచ్‌లలో టీమిండియాకు పెద్ద ప్రమాదకరంగా మారుతుందని హెచ్చరించారు.

### శాంసన్‌ను తిరిగి తీసుకురావాలి..

భారత జట్టు విజయవంతం కావాలంటే సంజూ శాంసన్ జట్టులోకి తిరిగి రావడం అత్యంత అవసరమని కైఫ్ స్పష్టం చేశారు. ఒకవేళ కుర్రాళ్లను ఆడించాలనుకుంటే.. వైభవ్ లేదా అభిషేక్ లలో ఒకరిని నంబర్ 3 స్థానానికి మార్చి, ఓపెనింగ్‌లో ఒక కుడిచేతి వాటం (రైట్ హ్యాండర్) బ్యాటర్‌ను బరిలోకి దించాలని సూచించారు. శాంసన్ ఎంతటి ఒత్తిడినైనా అధిగమించి అద్భుతంగా 'బౌన్స్ బ్యాక్' అయ్యే సత్తా ఉన్న ఆటగాడని ఆయన కొనియాడారు. వైభవ్ సూర్యవంశీ అసాధారణ ప్రతిభను తాను స్వాగతిస్తున్నప్పటికీ, శాంసన్ లాంటి అనుభవజ్ఞుడిని పక్కనబెట్టి ఇద్దరు లెఫ్ట్ హ్యాండర్లతో ఓపెనింగ్ ప్రయోగాలు చేయడం భారత జట్టు దీర్ఘకాలిక ప్రయోజనాలకు మంచిది కాదని కైఫ్ హెచ్చరించారు.

# చాలాసార్లు మోసపోయా.. ప్రతి రూమర్ నిజమే

### పృథ్వీ షా కాబోయే భార్య అకృతి అగర్వాల్ క్రిప్టిక్ పోస్టులు వైరల్

### షాను ఉద్దేశించిందేనా?.. సోషల్ మీడియాలో జోరుగా చర్చ

**న్యూఢిల్లీ, జూలై 6:** భారత క్రికెటర్ పృథ్వీ షా వ్యక్తిగత జీవితం మరోసారి సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఆయనకు నిశ్చితార్థం జరిగినట్లు ప్రకటించిన సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ అకృతి అగర్వాల్ ఇన్‌స్టాగ్రామ్‌లో చేసిన కొన్ని క్రిప్టిక్ పోస్టులు వైరల్ అవుతున్నాయి. తాను చాలాసార్లు మోసపోయానని, సోషల్ మీడియాలో వినిపిస్తున్న ప్రతి రూమర్ నిజమేనంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. అకృతి తన పోస్టులో.. "నన్ను చాలాసార్లు మోసం చేశారు. అయినా నేను ఒక్క మాట కూడా మాట్లాడలేదు. అతడితో జీవితంలో ముందడుగు వేసిన తర్వాత ఇలా జరుగుతుందని ఇప్పటికీ నమ్మలేకపోతున్నాను" అని పేర్కొన్నారు. మరో పోస్టులో.. "అతడి గురించి సోషల్ మీడియాలో వస్తున్న ప్రతి రూమర్ నిజమే" అని రాసుకొచ్చారు. అయితే ఈ పోస్టుల్లో ఎక్కడా పృథ్వీ షా పేరును ఆమె ప్రస్తావించలేదు. అనంతరం ఆ పోస్టులను ఆమె ఇన్‌స్టాగ్రామ్ ఖాతా నుంచి తొలగించినట్లు తెలుస్తోంది. అయితే ఈ వ్యాఖ్యలు పృథ్వీ షాను ఉద్దేశించే చేశారనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది. అయినప్పటికీ ఈ విషయంపై ఇప్పటివరకు పృథ్వీ షా గానీ, అకృతి అగర్వాల్ గానీ అధికారికంగా స్పందించలేదు. ఆసక్తికరంగా, అకృతి ఇప్పటికీ పృథ్వీ షాను ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలో అవుతుండగా, వారి నిశ్చితార్థానికి సంబంధించిన ఫొటోలు కూడా ఆమె ఖాతాలో అలాగే ఉన్నాయి. దీంతో ఈ ప్రచారంలో ఎంతవరకు నిజం ఉందనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. పృథ్వీ షా, అకృతి అగర్వాల్ ఈ ఏడాది మార్చిలో తమ నిశ్చితార్థాన్ని అధికారికంగా ప్రకటించారు. చాలా కాలంగా ప్రేమలో ఉన్న ఈ జంట తమ బంధాన్ని అభిమానులతో పంచుకోవడంతో శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. అకృతి సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా, నటిగా మంచి గుర్తింపు సంపాదించుకున్నారు. మరోవైపు పృథ్వీ షా క్రికెట్ కెరీర్ కూడా గత కొంతకాలంగా ఆశించిన స్థాయిలో సాగడం లేదు. ఐపీఎల్–2026లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో ఉన్నప్పటికీ ఒక్క మ్యాచ్‌లోనూ అవకాశం దక్కలేదు. ఫిట్‌నెస్ సమస్యలు, పేలవమైన ఫామ్ కారణంగా జాతీయ జట్టుకు కూడా దూరమయ్యాడు. అయితే ఇటీవల తన పునరాగమనంపై స్పందిస్తూ.. భారత్ తరఫున మళ్లీ ఆడటమే తన లక్ష్యమని, మానసికంగా మరింత బలంగా తయారయ్యేందుకు విరామం తీసుకున్నానని, ఇప్పుడు మూడు రెట్లు ఎక్కువగా సాధన చేస్తున్నానని పృథ్వీ షా వెల్లడించారు.



# లార్డ్స్‌లో ఇంగ్లండ్‌కు చెక్!

- ఏడోసారి ప్రపంచ విజేతగా ఆస్ట్రేలియా
- 'ఆ మజానే వేరప్ప'.. ఆనందంలో ఎల్లీస్ పెర్రీ
- లార్డ్స్‌లో ఫైనల్ గెలవడం జీవితాంతం గుర్తుండిపోతుందన్న ఆసీస్ స్టార్





**లండన్, జులై 6:** మహిళల టీ20 ప్రపంచకప్–2026 ఫైనల్లో ఇంగ్లండ్‌ను ఏడు వికెట్ల తేడాతో ఓడించి ఆస్ట్రేలియా రికార్డు స్థాయిలో ఏడోసారి ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచింది. ఈ చారిత్రక విజయంపై ఆసీస్ స్టార్ ఆల్‌రౌండర్ ఎల్లీస్ పెర్రీ ఆనందం వ్యక్తం చేశారు. లార్డ్స్ వంటి ప్రతిష్ఠాత్మక వేదికపై, ఇంగ్లండ్ లాంటి బలమైన జట్టును ఓడించి ట్రోఫీని అందుకోవడం తన కెరీర్‌లో ఎప్పటికీ మరచిపోలేని క్షణమని పేర్కొన్నారు. మ్యాచ్ అనంతరం మాట్లాడిన పెర్రీ.. లార్డ్స్‌లోని వాతావరణం, అభిమానుల ఉత్సాహం, ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠ అన్నీ కలిపి ఈ విజయాన్ని మరింత ప్రత్యేకంగా మార్చాయని అన్నారు. టోర్నమెంట్ మొత్తం అద్భుతంగా ఆడిన ఇంగ్లండ్‌పై గెలవడం తమ జట్టుకు గొప్ప సంతృప్తిని ఇచ్చిందని చెప్పారు. కెప్టెన్ సోఫీ మోలినెక్స్ నాయకత్వాన్ని పెర్రీ ప్రత్యేకంగా ప్రశంసించారు. కెప్టెన్‌గా ఆమెకు ఇదే తొలి ప్రపంచకప్ అని, జట్టును అద్భుతంగా నడిపించారని కొనియాడారు. ప్రతి మ్యాచ్‌లో ఆటగాళ్లు క్రమశిక్షణతో, ఆత్మవిశ్వాసంతో ఆడారని, ఈ విజయ ప్రయాణంలో భాగం కావడం తన అదృష్టమని అన్నారు. ఇన్నేళ్లుగా అత్యున్నత స్థాయిలో ఆడుతున్నప్పటికీ ఇంకా తనకు ప్రేరణ ఏమిటనే ప్రశ్నకు స్పందిస్తూ.. జట్టులో ప్రతి ఒక్కరూ మరింత మెరుగుపడాలనే తపనతో ఉంటారని చెప్పారు. ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ తమ ఆటను మరో స్థాయికి తీసుకెళ్లామని, అభిమానులు తమ ఆటను ఆస్వాదించడం కంటే పెద్ద సంతోషం మరొకటి లేదన్నారు. మహిళల క్రికెట్ అభివృద్ధిపై కూడా పెర్రీ హర్షం వ్యక్తం చేశారు. ఇప్పుడు అమ్మాయిలతో పాటు అబ్బాయిలు కూడా మహిళల క్రికెట్‌ను ఆస్వాదిస్తూ స్టేడియాలకు రావడం సంతోషకర పరిణామమన్నారు. భవిష్యత్తులో మహిళల క్రికెట్ మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటుందనే నమ్మకం వ్యక్తం చేశారు. అభిమానులకు, చిన్నారులను స్టేడియాలకు తీసుకొస్తున్న తల్లిదండ్రులకు పెర్రీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మహిళల క్రికెట్‌కు లభిస్తున్న ఆదరణే తమకు మరింత ప్రేరణనిస్తోందని, అభిమానుల ప్రేమ, మద్దతు వల్లే ఇలాంటి విజయాలు సాధ్యమవుతున్నాయని భావోద్వేగంగా పేర్కొన్నారు.

# 10న లెనిన్ విడుదల




చాలా కాలంగా సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న యాక్టర్లలో ఒకడు టాలీవుడ్ నటుడు అక్కినేని అఖిల్. ఈ సారి ఎలాగైనా హిట్టు కొట్టాలని మేకోవర్ మార్చుకుని లాంగ్ గ్యాప్ తర్వాత 'లెనిన్'గా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు అఖిల్. మురళీ కిషోర్ అబ్బూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ మూవీ జులై 10న గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో చిత్రయూనిట్ చెప్పిన మాటలు లెనిన్ గ్రాండ్ సక్సెస్ అవడం పక్కా అని ఫుల్ కాన్ఫిడెన్స్‌తో ఉన్నట్టు చెప్పకనే చెబుతున్నాయి. ఇదిలా ఉంటే సినిమా థియేటర్లలోకి రాకముందే అప్పుడే ఓటీటీ రిలీజ్‌కు సంబంధించిన ఆసక్తికర వార్తను షేర్ చేశారు మేకర్స్. లెనిన్ పోస్ట్ థియాట్రికల్ రైట్స్‌ను పాపులర్ టెలివిజన్ నెట్‌వర్క్ జీ దక్కించుకుంది. జీ నెట్‌వర్క్ లెనిన్ మూవీ డిజిటల్, శాటిలైట్ రైట్స్‌ను దక్కించుకుంది. థియాట్రికల్ రన్ తర్వాత జీ5లో ప్రీమియర్ కానుంది. అంతేకాదు జీ తెలుగు, జీ సినిమాలులో టెలివిజన్ ప్రీమియర్ కానుంది. ఆయా ఎ÷-లాట్‌ఫాంలలో విడుదల తేదీలపై మేకర్స్ థియాట్రికల్ రిలీజ్ తర్వాత క్లారిటీ ఇవ్వనున్నారు. ఈ మూవీని అన్నపూర్ణ స్టూడియోస్‌తోపాటు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లపై అక్కినేని నాగార్జున, నాగ వంశీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా వస్తున్న ఈ చిత్రంలో శివాజీ, సునీల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన లెనిన్ టైటిల్ గ్లింప్స్ మూవీ విలేజ్ బ్యాక్‌డ్రాప్ నేపథ్యంలో సాగనున్నట్టు హింట్ ఇచ్చేసింది.



# నాగార్జున వందో సినిమాలో టబూ

నెగెటివ్ షేడ్‌లో ఉంటుంది అంటూ ప్రచారం

టాలీవుడ్ కింగ్ నాగార్జున కెరీర్‌లో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కనున్న 100వ సినిమాపై అభిమానుల్లో రోజురోజుకూ ఆసక్తి పెరుగుతోంది. ఇటీవల అక్కినేని అఖిల్ నటించిన 'లెనిన్' ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొన్న నాగార్జున, తన మైలురాయి చిత్రం కింగ్100 కు సంబంధించిన అధికారిక అప్‌డేట్‌ను జూలై 10 తర్వాత వెల్లడిస్తానని ప్రకటించారు. దీంతో ఈ ప్రాజెక్ట్‌పై సోషల్ మీడియాలో చర్చలు మరింత వేగం పుంజుకున్నాయి. ఇప్పటివరకు చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రాకపోయినా, ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తున్న తాజా వార్తలు అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని పెంచుతున్నాయి. ముఖ్యంగా ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ టబూ కీలక పాత్రలో కనిపించనున్నట్లు, అంతేకాదు ఆమె ఈసారి నెగెటివ్ షేడ్స్ ఉన్న ప్రధాన ప్రతినాయక పాత్రను పోషించే అవకాశముందని ప్రచారం జరుగుతోంది. గతంలో నాగార్జున, టబూ కలిసి నటించిన సినిమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వారి ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీకి ప్రత్యేక అభిమానులు ఉన్నారు. అందుకే ఈసారి కూడా ఇద్దరూ జంటగా కనిపిస్తారని చాలామంది భావించారు. అయితే తాజా ప్రచారం ప్రకారం, టబూ ఈ చిత్రంలో హీరోయిన్‌గా కాకుండా నాగార్జునకు ఎదురుగా నిలిచే ప్రధాన ప్రతినాయకురాలి పాత్రలో నటించనున్నట్లు సమాచారం. ఈ వార్త నిజమైతే, ఇద్దరూ తొలిసారి పూర్తిగా భిన్నమైన పాత్రల్లో తలపడే అవకాశం ఉంటుంది. తండ్రి-కూతురు మధ్య సాగే భావోద్వేగ కథ ఈ సినిమాకు ప్రధాన బలంగా ఉండనుందని టాక్. ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మిస్తుండగా, యువ నటి సుష్మిత భట్ కీలక పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. భారీ స్థాయిలో ఈ ప్రాజెక్ట్‌ను రూపొందించేందుకు మేకర్స్ ఇప్పటికే పలుమాసాలుగా సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. టైటిల్, నటీనటులు, ఫస్ట్ లుక్, షూటింగ్ అప్‌డేట్స్ వంటి కీలక విషయాలపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# పారిపోదా మనుకున్నా..

కీర్తి సురేష్ ఆసక్తికర వ్యాఖ్యలు

ప్రముఖ నటి కీర్తి సురేష్ తన ప్రేమ, వివాహం గురించి గతంలో చేసిన వ్యాఖ్యలు మరోసారి సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. ప్రేమించిన వ్యక్తితో పెళ్లికి ఇంట్లో పెద్దలు ఒప్పుకోకపోతే ఇంటి నుంచి వెళ్లి వివాహం చేసుకోవాలని కూడా ఒక దశలో అనుకున్నానని ఆమె వెల్లడించారు. తెలుగు, తమిళ చిత్రాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కీర్తి సురేష్, హీరో రామ్ పోతినేని నటించిన 'నేను శైలజ' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యారు. అనంతరం 'మహానటి' చిత్రంతో విశేష గుర్తింపు పొందిన ఆమె, పలువురు అగ్ర హీరోల సరసన నటించారు. దీర్ఘకాలంగా ప్రేమలో ఉన్న ఆంటోనీ తట్టిల్‌ను కీర్తి సురేష్ 2024లో హిందూ, క్రైస్తవ సంప్రదాయాల ప్రకారం వివాహం చేసుకున్నారు. దాదాపు 15 సంవత్సరాల ప్రేమ తర్వాత వీరిద్దరూ ఒక్కటయ్యారు. ఒక ఇంటర్వ్యూలో కీర్తి మాట్లాడుతూ, తమ ప్రేమ విషయం ఇంట్లో చెబితే పెళ్లికి అంగీకరించరేమోనని మొదట భయపడ్డామని చెప్పారు. అవసరమైతే ఇంటి నుంచి వెళ్లి పెళ్లి చేసుకోవాలని కూడా అనుకున్నామని, అయితే కుటుంబ సభ్యులు తమ ప్రేమను అంగీకరించి ఘనంగా వివాహం జరిపించారని తెలిపారు. తమ పెళ్లి ఇరు కుటుంబాల సమక్షంలో ఎంతో వైభవంగా జరుగుతుందని ఊహించలేదని, అందుకే వివాహ సమయంలో తాము ఇద్దరం భావోద్వేగానికి గురయ్యామని కీర్తి సురేష్ పేర్కొన్నారు. వివాహం అనంతరం కూడా కీర్తి సురేష్ సినీ రంగంలో చురుకుగా కొనసాగుతూ వరుస చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు.

# డ్రాగన్ మూవీలో పవర్‌ఫుల్ రోల్‌లో ఎన్టీఆర్



ఫ్యాన్స్ కోసం భారీ యాక్షన్ ఎపిసోడ్ ప్లాన్

యంగ్ టైగర్ ఎన్టీఆర్ , సంచలన దర్శకుడు ప్రశాంత్ నీల్ కలయికలో తెరకెక్కుతున్న హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'డ్రాగన్'. ఈ మోస్ట్ అవైటెడ్ కాంబినేషన్ కోసం నందమూరి అభిమానులతో పాటు యావత్ సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా, వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ప్రశాంత్ నీల్ మార్క్ ఎలివేషన్స్, ఎన్టీఆర్ పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్ కలబోసి వస్తున్న ఈ సినిమాపై ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, ఈ సినిమా అప్‌డేట్స్ కోసం వేచి చూస్తున్న ఫ్యాన్స్‌కు దర్శకుడు ప్రశాంత్ నీల్ ఒక అదిరిపోయే యాక్షన్ ఎపిసోడ్‌ను ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో వచ్చే ఇంటర్వెల్ బ్లాక్ యాక్షన్ సీన్స్ ప్రేక్షకులను థియేటర్లలో సీట్ల నుంచి లేచి నిలబడేలా చేస్తాయని సమాచారం. అభిమానుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా, వారిని పూర్తిగా దృష్టిలో పెట్టుకుని ప్రశాంత్ నీల్ ఈ భారీ యాక్షన్ ఎపిసోడ్‌ను ఎంతో ప్రతిష్టాత్మకంగా డిజైన్ చేశారట. ఈ ఇంటర్వెల్ ÷ట్‌లో తారక్ విధ్వంసక నటన, సరికొత్త యాక్షన్ స్టంట్స్ నెక్స్ట్ లెవెల్‌లో ఉండబోతున్నాయని టాక్. గతంలో ప్రశాంత్ నీల్ సినిమాల్లోని ఇంటర్వెల్ సీన్స్ ఎంతటి సంచలనం సృష్టించాయో అందరికీ తెలిసిందే. ఇప్పుడు ఎన్టీఆర్‌తో అంతకుమించిన భారీ యాక్షన్ విందును ఆయన సిద్ధం చేస్తున్నట్లు వినికిడి. ఇక ఇటీవల విడుదలైన ఈ సినిమా గ్లింప్స్ వీడియో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ గ్లింప్స్‌లో కథలోని అనేక కీలక పాత్రలను ప్రశాంత్ నీల్ పరిచయం చేసినప్పటికీ, అసలు కథకు మూలమైన మెయిన్ కాన్‌ఫ్లిక్ట్‌ను మాత్రం రివీల్ చేయకుండా చాలా సస్పెన్స్‌గా ఉంచారు. ఈ మెయిన్ కాన్‌ఫ్లిక్ట్ చుట్టూ తిరిగే కథాంశంలోనే హీరోయిన్ కృతి సనన్ క్యారెక్టర్ కూడా ఎంట్రీ ఇస్తుందని తెలుస్తోంది. కథను మలుపు తిప్పే అత్యంత కీలకమైన ట్రాక్‌లో ఆమె పాత్ర కనిపించబోతుండటంతో, సినిమాలో కృతి సనన్ పాత్ర ప్రాధాన్యతపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. సాధారణంగా ప్రశాంత్ నీల్ సినిమా అనగానే అందరికీ ఫుల్ బ్లాక్ అండ్ గ్రే షేడ్ ఫ్రేమ్స్, డార్క్ థీమ్స్ మాత్రమే ఎక్కువగా గుర్తుకొస్తాయి. కానీ ఎన్టీఆర్ 'డ్రాగన్' విషయంలో ఆయన తన రూట్ మార్చినట్లు తెలుస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రానికి రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. ఈ క్రేజీ చిత్రాన్ని వచ్చే ఏడాది జూన్ 11న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురాబోతున్నారు.

# ఇరుముడితో బిజీ..

## అయినా కొత్త సినిమాపై దృష్టి

శ్రీవిష్ణుతో కలసి మల్టీస్టారర్ కోసం రవతేజ యత్నం




మాస్ మహారాజా రవితేజ వరుస ప్రాజెక్ట్‌లతో దూసుకుపోతున్నారు. ఈ ఏడాది సంక్రాంతికి ప్రేక్షకులను అలరించిన ఆయన, ఇప్పుడు మరోసారి బిజీ షెడ్యూల్‌తో అభిమానులకు వరుస సినిమాలను అందించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం నటిస్తున్న ఆధ్యాత్మిక యాక్షన్ డ్రామా 'ఇరుముడి' చివరి దశ షూటింగ్‌లో ఉండగానే, మరో కొత్త ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాలీవుడ్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం, 'రాజా రాజా చోర' ఫేమ్ దర్శకుడు హసిత్ గోలి దర్శకత్వంలో రవితేజ ఓ వినోదాత్మక చిత్రంలో నటించనున్నారని తెలుస్తోంది. ఈ సినిమాలో టాలెంటెడ్ హీరో శ్రీవిష్ణు కూడా కీలక పాత్రలో కనిపించే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి. హసిత్ గోలి శైలికి తగ్గట్టుగా హాస్యం, వినూత్న కథనం ప్రధాన బలాలుగా ఈ చిత్రాన్ని రూపొందించనున్నట్లు సమాచారం. ఈ నెలలో పూజా కార్యక్రమాలతో సినిమాను ప్రారంభించి, వచ్చే నెల నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారట. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా చిత్రాన్ని విడుదల చేయాలని మేకర్స్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. అయితే ఈ మల్టీస్టారర్ ప్రాజెక్ట్‌పై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. ఇదిలా ఉంటే, రవితేజ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఇరుముడి' చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కిస్తున్న ఈ సినిమా భక్తి, కుటుంబ భావోద్వేగాలు, యాక్షన్ అంశాల మేళవింపుగా రూపొందుతోంది. ఈ చిత్రాన్ని ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. ఈ సినిమాలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ కథానాయికగా నటిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు. ఇటీవల విడుదలైన 'ఇరుముడి కట్టు.. శబరిమల ఎక్కు' పాటకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ముఖ్యంగా అయ్యప్ప స్వామి భక్తులను ఈ పాట బాగా ఆకట్టుకుంది. జి.వి. ప్రకాష్ కుమార్ అందించిన సంగీతం, కళ్యాణ్ చక్రవర్తి రచించిన సాహిత్యం, గాయకుడు అనంతు ఆలపించిన తీరు పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

Printed, Published and Owned by RAVU RAJITHA, Printed at KAKATHIYA PRINTERS, LN Colony, Uppal IDA, Uppal. Editor: RAVU NAGI REDDY. RAJAMUDRA PUBLICATIONS, Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, RNI NO : TELTEL/2024/86684, Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com